మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
గురువారం 16-04-2026 పేజీలు : 16




# 23న ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

## రెన్యూ సోలార్ పరిశ్రమకు ముఖ్యమంత్రి శంకుస్థాపన : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** ఈ నెల 23 న జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రానున్న నేపథ్యంలో రాంబిల్లి సెజ్‌లో నిర్వహించనున్న రెన్యూ ఫోటో వోల్టాయిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ భూమి పూజ కార్యక్రమానికి సంబంధించి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అందుకుగాను పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, జిల్లా ఎస్పి తుహిన్ సిన్హా తో కలిసి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సుమారు 10 నుంచి 20 వేల మంది ప్రజలు హాజరవుతారని అంచనా వేస్తూ, అందుకు తగిన విధంగా పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సభావేదిక స్టేజీ ఏర్పాట్లు, విఐపి, వివిఐపి గ్యాలరీ, డెకరేషన్ తదితర ఏర్పాట్లు నిర్దేశిత సమయం లోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాంబిల్లి మండలం గజిరెడ్డిపాలెం సమీపంలో 10 ఎకరాల్లో సభా ప్రాంగణ ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. 15 ఎకరాల విస్తీర్ణంలో పబ్లిక్ పార్కింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పార్కింగ్ ప్రదేశంలో ఎల్.ఈ.డి స్క్రీన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి గ్యాలరీలో 500 మంది కూర్చునే విధంగా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్యాలరీకి ఒక ఎంఆర్‌వోను ఇన్‌చార్జ్‌గా నియమించి, కూర్చునే ఏర్పాట్లు, తాగునీరు, ఇతర అవసరాలను సమర్థంగా పర్యవేక్షించాలని తెలిపారు. ప్రజలను తరలించేందుకు సుమారు 200 బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతి బస్సులో ఉదయం 7 గంటల లోపు తాగునీరు, ఆహారం అందుబాటులో ఉండేలా బస్ ఇన్‌చార్జ్‌లు చర్యలు తీసుకోవాలని సూచించారు.

### భద్రతా ఏర్పాట్లు

ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సభా ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించాలని సూచించారు. అదేవిధంగా, వీఐపీ భద్రతకు ప్రత్యేక బందోబస్తు, క్యూలైన్ నిర్వహణ చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులలో స్పందించేందుకు క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.

ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సభా ప్రాంగణంలో తగినన్ని తాగునీరు, మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. తగినన్ని మెడికల్ క్యాంపులు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని వైద్యశాఖను ఆదేశించారు.సభ జరుగనున్న ప్రాంగణం, రహదారులు పూర్తిగా శుభ్రపరచి, శానిటేషన్ పనులు సమగ్రంగా నిర్వహించాలని , తగినన్ని టాయిలెట్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రజలకు సులభంగా చేరుకునేందుకు మార్గదర్శక సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, ఆర్డీవో అయేషా, సంబంధిత శాఖల అధికారులు, రెన్యూ సోలార్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేటి నుంచి స్వీయ గణన ప్రారంభం



**విశాఖ సిటీ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** జనగణన-2027 ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వీయ గణన ( సెల్ఫ్ ఏన్యుమరేషన్) కార్యక్రమం ప్రారంభం కానుందని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని బుధవారం ఓ ప్రకటన ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఈ వినూత్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈనెల ఏప్రిల్ 16 గురువారం నుంచి 30 వరకు https://se.census.gov.in పోర్టల్ ద్వారా స్వీయ గణన చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, కార్మికులు చురుకుగా పాల్గొని ఇతరులకు మార్గదర్శకులుగా నిలవాలని కోరారు. అలాగే ప్రతి స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు సచివాలయ సిబ్బంది రోజుకు కనీసం 10 నుంచి 20 మందికి స్వీయ గణనలో సహకారం అందించాలని ఆయన ఆదేశించారు. సమాజంలోని ప్రముఖులు ముందుండి తమ వివరాలను నమోదు చేసుకుని ప్రజల్లో అవగాహన పెంచాలని పిలుపు నిచ్చారు. ఈ స్వీయ గణన పూర్తిగా స్వచ్ఛంద ప్రక్రియ అని, ఎవరిపైనా ఒత్తిడి చేయరాదని స్పష్టం చేశారు. దేశ భవిష్యత్తు ప్రణాళికలకు అవసరం అయ్యే కచ్చితమైన గణాంకాల కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ జాతీయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ప్రకటన ద్వారా సూచించారు.

## 17న విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చీడికాడ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** మండలంలో చీడికాడ, అప్పలరాజు పురం,విద్యుత్ సబ్‌స్టేషన్ ల పరిధిలో శుక్ర వారం ఉదయం 09.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు చెట్ల కొమ్మలు తొలగించటానికి పై సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న అప్పలరాజు పురం ,తురువోలు, చీడికాడ ,అర్జున గిరి ,జి కొత్తపల్లి ,చుక్కపల్లి, పెదగోగాడ, వరాహపురం ,తుని వలస ,బైలపూడి ,దిబ్బ పాలెం.,డిసురవరం .మంచాల, సూర్యనారాయణ పురం ,లక్ష్మీ నారాయణ పురం. గ్రామాలకు విద్యుత్ సరఫర నిలిపి వేయబడుతుంధని విద్యుత్ ఏఇ వెంకట్రావు తెలిపారు ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ సరఫరా నిలిపేయడం జరుగుతుందన్నారు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు

## ఇంటర్ ఫలితాల్లో మన్యం మకుటం

# రాష్ట్ర స్థాయిలో 4వ స్థానం : మంత్రి అచ్చెన్నాయుడు



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా అద్భుతమైన ప్రగతిని కనబరచడంపై రాష్ట్ర ఇన్చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. గతేడాది రాష్ట్ర స్థాయిలో 7వ స్థానంలో ఉన్న జిల్లా, ఈ ఏడాది 87 శాతం ఉత్తీర్ణతతో ఏకంగా 4వ స్థానానికి చేరుకోవడం గర్వకారణమని ఆయన కొనియాడారు. అభివృద్ధి చెందిన జిల్లాలతో పోటీపడి మన్యం జిల్లా టాప్-3లో నిలవడం ఇక్కడి విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పుకు నిదర్శనమని ప్రశంసించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం విద్యార్థుల కృషితో పాటు తల్లిదండ్రులు, బోధనా సిబ్బంది సమిష్టి కృషి వల్లే సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. ఇంటర్ తర్వాత విద్యార్థులు సరైన కెరీర్ మార్గాన్ని ఎంచుకునేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేక కౌన్సెలింగ్ సెంటర్, హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడంపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. తక్కువ మార్కులు వచ్చిన వారు అధైర్యపడకుండా ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగానికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభినందనలు తెలియజేశారు.

## తాడి తరలింపుకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే పంచకర్ల

**పరవాడ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :**అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తాడి గ్రామం తరలింపుకు భూ పరిశీలన చేసిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు తాడి ప్రజల కల నెరవేరుస్తానని దశాబ్దాల కాలంగా ఎన్ని ప్రభుత్వాలు మారినా పరిష్కారం కాకుండా ఉండిపోయిన తాడి ప్రజల గ్రామ తరలింపు సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని పంచకర్ల రమేష్ బాబు హామీ ఇచ్చారు బుధవారం తాడి తరలింపు కోసం అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేయడం కోసం పెద ముసిడివాడ పంచాయతీలో కేటాయించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు.

### పూర్ణపాడు లాబేసు పెండింగ్ పనులు కోసం
## రెండవ రోజు రిలే నిరాహార దీక్ష కొనసాగింపు



**జియ్యమ్మవలస , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** పూర్ణపాడు-లాబేస్ వంతెన పనులు పూర్తి చేయాలనే డిమాండ్ తో 14వ తేదీన ప్రారంభమైన రిలే నిరాహార దీక్ష రెండవ రోజు బుధవారం కుడా కొనసాగింది. ఈ సందర్భంగా సాదన కమిటీ కన్వీనర్ సాంబమూర్తి మాట్లాడుతూ ఈ దీక్ష ఈ నెల 20వ తేదీ వరకు ఉ ంటుందన్నారు. స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు దాటినా, వంతెన ప్రారంభించి 20 సంవత్సరాలు దాటినా, పనులు పూర్తి కాలేదని అన్నారు. ఈ వంతెన కేవలం ఎన్నికల వాగ్దానాలు తప్ప పూర్తిస్థాయిలో నిర్మించడంలో గత,నేటి పాలకులు వైఫల్యం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాగావళి నదిలో నీరు తగ్గిన వేళ ఈ వంతెన పెండింగ్ పనులు ఈ ఏప్రిల్ నెలలోనే పనులు ప్రారంభించాలని కోరారు.

**మహాధర్నా**

మండల తాహసీల్దార్ కార్యాలయం ఎదుట ఈ నెల 22 న మహాధర్నా చేసేందుకు సాధన కమిటీ నిర్ణయించదన్నారు. ఈ మహాదర్నాకు కొమరాడ మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ వంతెన సాధించుకునే దిశగా ముందుకి వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో లాభేసు గ్రామానికి చిరంజీవి సింహాచలం కృష్ణయ్య, చిన్నయ్య శంకర్రావు, లోతయ్య బాలయ్య, శివున్నాయుడు, సింహాచలం, సన్యాసిరావు పాల్గొన్నారు.

## రాజ్యాంగ శిల్పి దాదాసాహెబ్ అంబేద్కర్

**టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి.. దాడి రత్నాకర్**



**అనకాపల్లి టౌన్ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** మండలం లోని యల్లారమ్మ ఎస్సీ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దాడి రత్నకర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడు అన్నారు. ఆ మహనీయుని ఆశయాలే మనకు ఆచరణలు అన్నారు. బహుభాష వేత్త, తత్వ శాస్త్రవేత్త, ఆయనే అన్నారు. బౌద్ధం ఆయనకు హితం అన్నారు. అత్తడుగు వర్గాల ఆశాజ్యోతి భారతరత్న అంబేద్కర్ ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కాండ్రేగుల శ్రీరామ్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొణతాల అప్పలరాజు, ఎల్లారమ్మ కాలనీ జై భీమ్ యువజన సేవా సంఘం అధ్యక్షుడు నడుపూరు వేణుగోపాలరావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అనకాపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లల శంకర్ యాదవ్, జై భీమ్ యూత్ యువజన సేవా సంఘం సభ్యులు గ్రామ సభ్యులు పెద్దలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పచ్చచొక్కాల చిట్టాలు విప్పుతాం

**( తెలుగుదేశం ప్రచారాలపై చిన్న శ్రీను మండిపాటు )**



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించిన మావిగన్ రాజధాని తెలుగుదేశం నాయకుల గుండెలో రైళ్ళు పరుగెత్తిస్తోందని వైఎస్సార్ సిపి జిల్లా అధ్యక్షుడు,ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు( చిన్న శ్రీను) అన్నారు.ఆయన బుధవారం నాడు తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.

మావిగాన్ అంశాన్ని పక్కదారి పట్టించేం దుకే మంత్రి అచ్చెన్నాయుడు రాజశేఖర రెడ్డి మరణాన్ని తెరపైకి తెచ్చారని చిన్న శ్రీను అన్నారు. నాటి బొత్స వ్యాఖ్యలను ప్రస్తావించడమే కాకుండా, టీడీపీ కార్యాల యంలో ఫోటో ఎగ్జిబిషన్ పెట్టడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. ఎప్పుడో జరిగిన అంశాలు 15 ఏళ్ల తర్వాత టీడీపీ నేతలకు గుర్తుకురావడం హాస్యాస్పదమన్నారు. గతంలో తెలుగుదేశం నాయకులు ప్రధాని మోదీపై ఏం మాట్లాడారో..అదే మోడీ చంద్రబాబు గురించి ఎంత నీచంగా విమర్శలు చేశారో జనం మర్చిపోలేదని ఆయన అన్నారు.దేశం నాయకులు..బీజేపీ ప్రతినిధులు ఎవరెవరిపై ఎవరెవరు ఏం మాట్లాడారో ఆయన ప్రెస్ కట్టింగ్స్ చూపించి మరీ ఎగతాళి చేశారు. ఒకనాడు ఎన్టీ ఆర్ ను అధికార పీఠం పైనుంచి దింపేందుకు ప్రధానంగా కుట్ర జరిగిన అశోక్ బంగ్లా (తెలుగుదేశం కార్యాలయం)లో ఇలాంటి చవకబారు ప్రదర్శనలు పెట్టడం ఆశ్చర్యం కాదన్నారు. నాటి ఎన్టీఆర్ నుండి ప్రధాని మోడీ వరకు తెలుగుదేశం నేతలు చేసిన వ్యాఖ్యలు, భాష ప్రజలకు గుర్తున్నాయన్నారు. సొంత పార్టీ తెలుగు దేశంపై అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలు జనం మర్చిపోలేదని చిన్న శ్రీను అన్నారు. పార్ధసారధి, కన్నా లక్ష్మీ నారాయణ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వంటి నేతలు చంద్రబాబు గురించి మాట్లాడిన మాటలు కూడా జనం మర్చిపోలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత. .ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేలను.. ఎంపీలను సమీక్షలకు పిలిచి అభివృద్ధి గురించి కాక వ్యక్తిగత సమీక్షలు చెయ్యడం సిగ్గుచేటన్నారు. మరో పెద్ద స్కాంకు పచ్చ చొక్కాల ప్రణాళిక భోగాపురం ఎయిర్పోర్ట్ పేరుతో పరిసర మండలాల్లో భారీ భూస్కామ్ కి తెలుగు దేశం నాయకులు తెరలేపారని చిన్న శ్రీను ధ్వజమెత్తారు. వివిధ ప్రాజెక్ట్ ల పేరుతో రైతులను బెదిరించి భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని చెబుతూ ఈ భయంకర దోపిడీకి అడ్డుకట్ట వెయ్యాలని చిన్న శ్రీను కలెక్టర్ ను కోరారు. ఈ ప్రభుత్వంలో ఒక్క ప్రాజెక్ట్ కూడా వచ్చే అవకాశాలు కనిపించడం లేదని.. మరి ఈ భూదోపిడీ దేనికని ఆయన ప్రశ్నించారు. తమ పార్టీ రైతుల పక్షాన నిలిచి ఈ దోపిడీని అరికట్టడానికి కంకణం కట్టుకుందని ఆయన ఉద్ఘాటించారు.

## మార్కులే విద్యార్థి భవిష్యత్తుకు ఆధారం : కలెక్టర్



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 :** పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉ ంచుకుని మూల్యాంకన ప్రక్రియలో ఎలాంటి తప్పులకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం పార్వతీపురం పట్టణంలోని చర్చి వీధిలో గల డీవీఎం (ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి సమాధాన పత్రాల మూల్యాంకన ప్రక్రియను (స్పాట్ వాల్యుయేషన్) కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ?ఈ సందర్భంగా వాల్యుయేషన్ కేంద్రంలోని ప్రతి గదిని సందర్శించిన కలెక్టర్, ఉపాధ్యాయులు సమాధాన పత్రాలను దిద్దుతున్న తీరును, కోడింగ్ , డీకోడింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ ఉపాధ్యాయులకు కీలక సూచనలు చేశారు. ప్రతి మార్కు విద్యార్థి ఉన్నత చదువులకు, భవిష్యత్తుకు కీలకమైనందున, మూల్యాంకనంలో ఎక్కడా నిబంధనల ఉల్లంఘున జరగకూడదని స్పష్టం చేశారు. పారదర్శకంగా, పకడ్బందీగా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. నిర్దేశించిన కాల పరిమితి లోగా మూల్యాంకన ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి.

ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న దృష్ట్యా, మూల్యాంకన విధుల్లో ఉన్న ఉపాధ్యాయు లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కేంద్రంలో చల్లని మంచి నీరు, ఓఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటు లో ఉంచాలని, గదుల్లో తగినంత గాలి, వెలుతురు ఉండేలా చూడాలని అధికా రులను ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పరీక్షల నిర్వహణ సిబ్బంది, సంబంధిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో ఓటర్ జాబితాలు ప్రదర్శన



**గొలుగొండ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** గొలుగొండ మండలంలో 27 పంచాయతీలకు సంబంధించిన ఓటర్ జాబితాలను ఆయా సచివాలయంలో పంచాయితీ కార్యదర్శులు బుధవారం ప్రదర్శించారు. పంచాయతీలో గల ఓటర్ లు తమ ఓటువుందో లేదో తెలుసుకోవచ్చు.ఓటర్ జాబితా లో తమ పేర్లు సరిదిద్దుకోవచ్చు.అదే విధంగా వార్డుల్లో పేర్లు మార్పు చేసుకోవచ్చు. అర్హులు ఓటు లేకపోతే కొత్తగా నమోదు చేసుకోవచ్చు .త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల కోసం బూత్ లెవెల్ ఆఫీసర్స్ ఓటర్ జాబితాలను సిద్ధంగా ఉంచారు. ఓటర్ జాబితా ప్రకారం ఓటర్ల పేర్లు ప్రచురించారు.

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా
## మరోసారి ఎం.వి.వి. ప్రసాద్ నియామకం



**కొయ్యూరు , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా అల్లూరి జిల్లా కొయ్యూరు మండలానికి చెందిన ఎం.వి.వి. ప్రసాద్‌ను పార్టీ అధిష్ఠానం మరోసారి నియమించింది. పార్టీ పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధత, గత కాలంగా అందిస్తున్న సేవలను గుర్తించిన అధినాయకత్వం, ఈ కీలక బాధ్యతను తిరిగి ఆయనకే అప్పగించింది. అధినా యకత్వానికి కృతజ్ఞతలు తనపై నమ్మకంతో రెండోసారి రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు ఎం.వి.వి. ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు ఈ బాధ్యతను అప్పగించిన టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**పార్టీ బలోపేతమే లక్ష్యం**

పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగా, రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, కార్యకర్తలకు అండగా ఉంటానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ప్రసాద్ నియామకం పట్ల పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలుపుతున్నారు.

# పోలిట్ బ్యూరో జాతీయ, రాష్ట్ర కమిటీలను ప్రకటించిన తెలుగుదేశం పార్టీ

- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మంత్రి నారా లోకేష్
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్
- సీనియర్లకు గౌరవం
- కొత్తవారికి అవకాశాలు
- సామాజిక కోణంలో నూతన కమిటీల కూర్పు



**మల్కాపురం ( కే ఉదయ్ కుమార్, ఏప్రియల్ 15 (మనసులో మాట) :** పార్టీ పట్లవిధేయత, కష్టపడే తత్వం, అంకితభావం, అనుభవం, వెరసి లెక్కించి పదవులు ఇచ్చిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం. నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు రాని వారికి పార్టీ పదవుల ద్వారా న్యాయం చేయటం పొలిట్ బ్యూరోలో అనూహ్య మార్పులు. ప్రతి కమిటీ లోను నూతనత్వం ప్రాధాన్యత ఇవ్వడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు అదరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనిలో భాగంగానే 29 మందితో పొలిట్ బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీ కూర్పు చేయడం జరిగింది.జాతీయ ప్రధాన కార్యదర్శులు-3, జాతీయ ఉపాధ్యక్షులు-18, జాతీయ అధికార ప్రతినిధులు-10,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు-7, రాష్ట్ర ఉపాధ్యక్షులు-16, రాష్ట్ర అధికార ప్రతినిధులు-14, రాష్ట్ర జోనల్ కో-ఆర్డినేటర్ల-10, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు-59, రాష్ట్ర కార్యదర్శులు-77. నాలెడ్జి కమిటీ, హెచ్ఆర్డీ కమిటీల్లో ఒక్కొరి చొప్పున నియామకం జరిగింది. అన్ని సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పుపై కసరత్తు చేసిన టీడీపీ జాతీ య అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గతానికి భిన్నంగా పార్టీ కమిటీల కూర్పును కొత్త పుంతలు తొక్కించిన ముఖ్యమంత్రి.గత కొంత కాలంగా చెబుతున్నట్టే పార్టీ బలోపేతానికి కష్టపడిన వారికి, విధేయులకు పెద్ద వేయడం జరిగింది. ఓ మండల పార్టీ అధ్యక్షురాలికి, ఓ క్లస్టర్ ఇన్చార్జికి నేరుగా పొలిట్ బ్యూరోలో చోటు కల్పిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.పార్టీ అత్యున్నత స్థాయి కమిటీ పొలిట్ బ్యూరోలో చోటు దక్కించుకున్న గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, మంగళ గిరి క్లస్టర్ ఇన్చార్జ్ గుత్తికొండ ధనుంజయ్. రాష్ట్ర కమిటీలోని 185 మందికి గానూ... 50 మంది మహిళలకు చోటు, పొలిట్ బ్యూరో, జాతీయ కమిటీల్లోనూ మహిళలకు సముచిత స్థానం. జనాభా దామాషా పద్దతిన, సామాజిక, ప్రాంతీయ సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పు 185 మంది రాష్ట్ర కమిటీ సభ్యుల్లో 122 మంది బడుగులకు స్థానం కల్పించిన టీడీపీ అధిష్టానం బీసీ-77, ఎస్సీ-25, ఎస్టీ-7, మైనార్టీ-13 మందికి రాష్ట్ర కమిటీలో చోటు కల్పించిన చంద్రబాబు. బీసీలకు 40 శాతం, ఎస్సీలకు 25 శాతం, ఎస్టీలకు 3.8 శాతం, మైనార్టీలకు 7 శాతం చొప్పున కమిటీలో స్థానం కల్పించిన టీడీపీ అధినాయకత్వం. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అన్ని కోణాల్లో విశ్లేషించి కమిటీల కూర్పు చేపట్టిన చంద్రబాబు పార్టీకి యువ నాయకత్వం అందుబాటు లోకి వచ్చేలా నియామకాలు. నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ, 33 శాతం మహిళా రిజర్వేషన్లను దృష్టిలో పెట్టుకుని కసరత్తు చేసిన చంద్రబాబు గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళలకు పెద్ద పీట వేస్తూ కమిటీల కూర్పు చేయడం జరిగింది.

# శక్తి యాప్ మహిళలకు ఒక గొప్ప వరం



**ఆమదాలవలన , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** అమదాలవలస, మండలం కొర్లకోట స్కూల్ లో అవేర్నెస్ శక్తి టీం 2, ఆమదాలవలస సర్కిల్ ఇంచార్జ్ తమ్మినేని అమ్మాజీ, ఆమదాల వలస మండలం కొర్లకోట గవర్న మెంట్ హై స్కూల్ నందు సుమారు 100 మంది విద్యార్థులు కు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం గురించి, మహిళలకు పిల్లలకు ఏవిధంగా ఈ యాప్ ఉపయోగ పడుతుంది అనే విషయాన్ని తెలియజేస్తూ అవేర్నెస్ మీటింగ్ నిర్వహించబడినది, ఈ ప్రోగ్రాం ముఖ్యంగా బాల బాలికలు వారి యొక్క స్వీయ రక్షణ నిమిత్తము, ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనప్పుడు వారికి సహాయంగా పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్స్ గూర్చి, మరియు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ల గురించి ,నేషనల్ హైవే మరియు రూరల్ రోడ్లపై ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్లు ధరించాలని, విధిగా లైసెన్స్ తీసుకోవాలని, మైనర్లు డ్రైవింగ్ చేయడం నేరం అని, మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరం అని, నేషనల్ హైవే హెల్ప్ లైన్ నెంబర్ 1073, మరియు పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్స్,100, 112 మరియు 1091,, నెంబర్లు యొక్క వినియోగం గూర్చి, మహిళలు వేధింపులు గృహహింస రక్షణ కొరకు181, సైబర్ మోసానికి గురైనట్లయితే 1930 నెంబర్ వాడకం, మరియు మారకద్రవ్యాలు సరఫరా వినియో గం నిర్మూలన కోసం 1972 (యాంటీ డ్రగ్స్) మరియు, - 1098 బాల్య వివాహాలు ,బాల కార్మికుల నిర్మూలన కొరకు, పోక్సో చట్టం గురించి విద్యార్థులకు తెలియపరచడం జరిగింది, ఈ కార్యక్రమం నందు శక్తి టీమ్ 2 ఇంచార్జి ఉ మెన్ హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ , కొర్లకోట జెడ్పీచ్ స్కూల్ హెచ్ ఎమ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు,

# చలివేంద్రాలు ఏర్పాటు చేసి విధంగా స్వచ్ఛంద సంస్థలు సేవలు అందించాలి : ఎమ్మెల్యే బోనెల




**పార్వతీపురం , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** ఈ ఏడాది వేసవి ఉధృతి ఎక్కువ గా ఉన్న నేప థ్యంలో ప్రజలు ఎండ బారిన పడకుండా ఎక్కడికి అక్కడ చలివేంద్రాలు మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాటు కు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడగల్పులు , అధిక ఉష్ణోగ్రత ఎంతో కూడిన ప్రతికూల వాతా వరణం వలన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పార్వతీపురం లైన్స్ క్లబ్ సభ్యులు కార్యవర్గం ముందుకు రావడం అభినందించదగ్గ విషయమని వారి స్ఫూర్తితో, తాను కొంత మొత్తం నగదు వారికి అందించానని, వేసవి మొత్తం ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వ హించాలని, అలాగే పట్టణంలో మరిన్ని స్వచ్ఛంద సంస్థలు వేసవి తాపం నివారించేందుకు సేవలు ఉధృతం చేయాలని కోరారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలకొండలో రెండో రోజు అగ్నిమాపక వారోత్సవాలు



**పార్వతీపురం / పాలకొండ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** పాలకొండ అగ్నిమాపక కేంద్రంలో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు రెండో రోజు నిర్వహించబడినవి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ ఆర్టీసీ) కూడలిలో ప్రయాణికులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బంది కరపత్రాలు పంపిణీ చేసి, అగ్నిమాపక పరికరాలను ఎలా ఉపయోగించాలో ప్రత్యక్ష ప్రదర్శ నలు నిర్వహించారు. అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో వివరించారు. ఈ కార్యక్రమం లో పాలకొండ అగ్నిమాపక అధికారి జామి సర్వేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# తహసీల్దారుని కలిసిన బిజెపి శ్రేణులు



**మునగపాక , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** మునగపాక మండల తాసిల్దార్ కొత్తగా విధు లకు జాయిన్ అయిన సందర్భం గా రత్నం ని మర్యాద పూర్వకంగా కలుసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మళ్ళ కాళీశ్వరరావు మాట్లాడుతూ మండలంలో ఉన్న రెవిన్యూ సమస్యల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, దానికి పూర్తి సహ కారం బిజెపి నుంచి అందిస్తామని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బొడ్డేటి భాస్కరరావు, మండల మాజీ అధ్యక్షులు ఎల్లపు రాజేశ్వరరావు, దొడ్డి సత్య నారాయణ,కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణం, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మల్ల మల్లయ్య నాయుడు, సీనియర్ నాయకులు మల్ల సత్యనారాయణ, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షు లు గణేష్, మొల్లేటి విశ్వనాథ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 65 లక్షలతో మాడుగులలో పేదల ఆకలి తీర్చనున్న అన్న క్యాంటీన్లు

## కూటమి అభ్యర్థులచే ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభోత్సవం

**వి మాడుగుల , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** మాడుగుల లో దుర్గాలమ్మ గుడి సమీపంలో అన్నా క్యాంటీన్ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా భారీ ఎత్తున బుధవారం ప్రారంభోత్సవం, రాష్ట్రంలోని కార్మికులు, కూలీలు, గ్రామీణ ప్రజలు ఆకలి తీర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వము అన్న క్యాంటీన్లు నెట్వర్క్ ను మరింత విస్తరిస్తుంది ,పట్టణ ప్రాంతాల కే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు నాణ్య మైన భోజనాన్ని అందించాలని ఉద్దేశంతో రాష్ట్రంలో 62 కొత్త క్యాంటీన్లు అందుబాటులోకి తెస్తుంది, ఈ విస్తరణ తో రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు మొత్తం సంఖ్య 269 కి చేరుకుంది, ప్రస్తుతం 2 07 క్యాంటీన్ ద్వారా ప్రతిరోజు 210 లక్షల మంది కేవలం 5 రూపాయలకే కడుపునిండా భోజనం చేస్తున్నారు, వీటి పున ప్రారంభం నుండి ఇప్పటివరకు 8 80 కోట్ల భోజనాలు ప్రజలకు పొందుతున్నాయి, సామాన్యుడిపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వము భారీగా సబ్సిడీ ని





ఇస్తుంది, ఇప్పటి వరకు 243 కోట్లురూపాయలు తో ప్రభుత్వం ఈ పథకం కోసం వేచించ్చగా కొత్తగా ఏర్పాటు చేసేగ్రామీణ క్యాంటీన్లు కోసం ఏడాదికి మరో 58 కోట్లు రూపాయలు కేటాయించనున్నది, రెండో విడత భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ఈ క్యాంటీన్లు 15వ తేదీ నుండి ప్రారంభంశానికి నోచుకున్నాయి, గతంలో కార్పొరేషన్లు ,మున్సిపాలిటీలు పరిమితమైన ఈ సేవలో ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో కూడా అన్నా క్యాంటీన్లు ప్రారంభించి పేద ప్రజలకు కడుపు నింపేందుకు సాహస పెతమైన నిర్ణయం తీసుకుంది, పల్లె ప్రజలకు ఆహార దిశగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అన్న క్యాంటీన్లు ఆకలి తీర్చేందుకు నిర్ణయం తీసుకుంది, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, హౌసింగ్ బోర్డ్ చైర్మన్ మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు ,బిజెపి పుట్ట గంగయ్య, బిజెపి సంతోష్, సుబ్బలక్ష్మి, టిడిపి తెలుగుదేశం పెద్దేరుజలాశయం చైర్మన్ అద్దిపల్లి జగ్గారావు ,టిడిపి మండల అధ్యక్షులు నందారపు సన్యాసిరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ, టిడిపి కింతలే పిఎసిఎస్ అధ్యక్షులు మరియు పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉందరు దేవుడు, గాదిరాయిసర్పంచ్ జగన్నాథ రావు ,టిడిపి మండల కార్యదర్శి పుప్పాల రమేష్, మండల అధికారులు ఎంపీటీవో కొంక అప్పారావు , చించిలాడ త్రిమూర్తి, ఢిల్లీ నానాజీ, కోటమీ నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నరు.

# వాడ్రాపల్లి గ్రామసభ సందర్భంగా ఎంపీడీవో ఉషారాణికి సత్కారం

### అనకాపల్లి జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మల్ల రాజేష్ ఆధ్వర్యంలో



**మునగపాక , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** మునగపాక మండలం వాడ్రాపల్లి గ్రామంలో గ్రామ సభ సందంర్భంగా విచ్చేసినటువంటి స్పెషల్ ఆఫీసర్ గాఎండిఓ ఉషారాణి గ్రామానికి విచ్చేసి ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగినది. తదానంతరం గ్రామ సభలో పాల్గొన్న ఎంపీడీవో ఉషారాణికి మల్ల రాజేష్ అనకాపల్లి జిల్లా తెలుగు యువత అధికారి ప్రతినిధి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ సచివాలయం సిబ్బంది మాజీ గ్రామ సర్పంచ్ కాంగ్రేగుల నూకరాజు , కూటమి నాయకులు గ్రామ పెద్దలు గ్రామ పుర ప్రజలు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడ్ ను మహిళలు అంతా సద్వినియోగం చేసుకోవాలి

### మునగపాక లో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు




**మునగపాక , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** పుట్టబోయే పిల్లలకు, తల్లులకు, బాలింతలకు తీసుకోవలసిన జాగ్రత్తలు సూచనలపై అవగాహన ర్యాలీ మునగపాకలో నిర్వహించారు.

ఈ నెల 9 నుండి 23వ తేదీ వరకు నిర్వహి ంచే పోసన పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా పుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎటువంటి ఆహారాన్ని తీసుకోవాలి అలాగే పుట్టిన తర్వాత బాలింతలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశంపై ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ వారి పరిధిలో ఉన్న వారికి ప్రత్యేక అవగాహన కల్పించడమే లక్ష్యంగా అవగాహన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అంగన్వాడీ కార్యకర్త పి హేమ తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగపాక అంగనవాడి సెంటర్స్ టీచర్స్ పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ అభివృద్ధికి కృషి చేద్దాం

## - పారిశ్రామికవేత్త, బిజెపి నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు పిలుపు

**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రముఖ సంఘ సేవకులు పారిశ్రామికవేత్త, బిజెపి నాయకులు, ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) పిలుపునిచ్చారు. ప్రముఖ సంఘ సేవకులు, వ్యాపారవేత్త, బిజెపి ముఖ్య నాయకులు,ఎం వి ఆర్ ట్రస్ట్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) ను బిజెపి రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్, వీఆర్వో సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు,రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ ఈర్లె శ్రీరామ్మూర్తి బుధవారం స్థానిక నరసింగరావుపేటలో గల ఎం వి ఆర్ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు పలు సామాజిక అంశాలు, పార్టీ బలోపేతం పై చర్చించారు. ఈ సందర్భంగా, తాను రచించిన "నా జీవితం – గ్రామ అభ్యుదయం" అనే పుస్తకాన్ని ఎం వి ఆర్ కు శ్రీరామ్మూర్తి బహుకరించారు. గ్రామాల అభివృద్ధి, సామాజిక మార్పు లక్ష్యంగా సాగిన తన ప్రయాణాన్ని ఈ పుస్తకంలో పొందుపరిచినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం, నూతన సంవత్సర డైరీని కూడా ఎం వి ఆర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ముత్యాల వెంకటేశ్వరరావు శాలువా కప్పి, పుష్పగుచ్చం ఇచ్చి శ్రీరామ్మూర్తి ను ఘనంగా సత్కరించారు. సామాజిక సేవలో ఆయన చేస్తున్న కృషిని అభినందించారు.



గ్రామీణ వికాసం కోసం ఇలాంటి స్ఫూర్తిదాయకమైన రచనలు రావడం శుభపరిణామమని ఎం వి ఆర్ కొనియాడారు. ఉత్తరాంధ్ర నుంచి బిజెపి నాయకులు ఎం వి ఆర్ ను మర్యాదపూర్వకంగా కలవడానికి ఆసక్తిని చూపడం విశేషం. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పాటు ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జనవానికి విశేష స్పందన



**ఎలమంచిలి టౌన్ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** నియోజకవర్గంలో స్థాయిలో బుధవారం జరిగిన జనవాణికి విశేష స్పందన లభించింది. వచ్చే ఫిర్యాదు లను శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ పరిశీలించి లబ్ధిదారులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

పిర్యాదులను శాఖల వారి సత్వర న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారుల తో పాటు కూటమి నాయకులు బొద్దపు శ్రీను,ఊటకూటి రమేష్,కొటారి శ్రీను, కర్రి జాన్సీ, పిట్టాశ్రీను, కొఠారి నరేష్, పల్లా సత్య నారాయణ, జయరాం, కార్యకర్తలు ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థిని

**కోటవురట్ల , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** కోటవురట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని పినపాత్రుని స్వాతి ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటింది. ఎంపీసీలో 980/1000 సాధించి పలువురి ప్రశంసలు అందుకుంటుంది. స్వాతిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.ఆర్.టీ. సుజాత, అధ్యాపకులు సత్కరించి అభినందించారు. ఆమె కళాశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చిందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. విద్యార్థులందరూ ఆమెను ఆదర్శంగా తీసుకో వాలన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం 131 మంది పరీక్షలు రాయగా 67 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం 125 మంది పరీక్షలకు హాజరు కాగా 98 మంది ఉత్తీర్ణులైనట్లు పేర్కొన్నారు. టి. జానకి 914,ఏ. అంజలి 902, ఒకేషనల్ కు సంబంధించి ఎం. నవ్య 949, కే దినేష్ 788 మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ కోసం అధ్యాపకులతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాలని ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు.



# నీటి వనరుల అభివృద్ధికి పక్కా ప్రణాళిక : కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి




**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 :** జిల్లాలోని జల వనరులను వినియోగించుకొని జలధార కార్యక్రమంలో రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి ఆకాంక్షించారు. ప్రతీ మండలంలో 8 వంద లు చెరువులను గుర్తించి వాటిని అభివృద్ధి చేయడమే లక్ష్యమని కలెక్టర్ ఎంపీడీఓలకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని నీటి వనరులను పూర్తిగా వినియోగించుకుంటున్నామని, అలాగే వాటిని మరింత పెంపొందించి, నీటి భద్రతను బలోపేతం చేసే పనులను గ్రామ, మండల స్థాయిలో గుర్తించి ప్రతిపాదించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. జలధార - జలహారతి కార్యక్రమంపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నీటిపారుదల, పంచాయితీరాజ్, భూగర్భ జలవనరుల శాఖ, ఎంపీడీఓలతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ పనులపై జిల్లా కలెక్టర్ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ఉపాధి హామీ పథకం నిధులను సమర్ధవంతంగా వినియోగిస్తూ, ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ?జిల్లాలోని సుమారు 6 వేలు చెరువులను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, అందులో ఇప్పటికే 2,600 చెరువులకు అనుమతులు మంజూరయ్యాయని తెలిపారు. చెరువుల్లో పూడిక చేరకుండా ప్రవేశ ద్వారం వద్ద 'సిల్ట్ ట్రాప్ పాండ్స్' నిర్మించాలని ఆదేశించారు. దీనివల్ల పైనుంచి వచ్చే మట్టి అక్కడే ఆగిపోతుందని, భవిష్యత్తులో డీసిల్టింగ్ పనులు సులభమవుతాయని వివరించారు. ?పంచాయతీల ఆర్థిక బలోపేతం కోసం ప్రతి చెరువులో లోటస్ పాండ్స్ ఏర్పాటు చేసి, మఖానా సాగును ప్రోత్సహించాలని నిర్ణయించారు. మొదటి విడతగా 135 చెరువులను ఎంపిక చేశామని, వీటి ద్వారా వచ్చే ఆదాయాన్ని వేలం ద్వారా పంచాయతీలకు జమ చేయాలని సూచించారు. జలధార కింద కట్టను బలోపేతం చేయడం, స్లూయిస్ మరమ్మతులు, మిగులు ఆనకట్ట మరమ్మతులు, ఫీడర్ ఛానెల్ పూడికతీత, ట్యాంక్ పూడికతీత, మళ్లింపు ఛానెల్‌లు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, సరిహద్దు కందకాలు కుంగిపోయిన గొయ్యిలు, వ్యవసాయ కందకాలు తవ్వడం మరియు కట్టలు కట్టడం, కాంటూర్ బండింగ్ కట్టలు, నిరంతర కాంటూర్ కందకాలు, స్టాగర్డ్ ట్రెంచ్‌లు, వదులుగా ఉన్న బండరాళ్ల నిర్మాణాలు, గాబియన్ నిర్మాణాలు వంటి వాటిపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. జిల్లాలోని సహజ సిద్ధమైన నీటి బుగ్గలను (ఊట బావులు) గుర్తించి, వాటిని పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ ప్రాంతాల్లో ?నైట్ క్యాంపింగ్ మరియు ట్రెకింగ్ సౌకర్యాల కల్పనతో పాటు ?పరిసరాల్లో మామిడి, చింత, రావి చెట్ల పెంపకం చేపట్టాలని అన్నారు. ?అర కిలోమీటరు పరిధిలో పచ్చదనం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ?ప్రతి పొలం గట్టుపై కరివేపాకు, ఉసిరి, పూల మొక్కల పెంపకం ద్వారా రైతులకు అదనపు ఆదాయం కల్పించాలని అధికారులు సూచించారు. అలాగే, కాలువల నిర్వహణలో నాణ్యతను పరిశీలించేందుకు అవసరమైతే డ్రోన్లను వినియోగిస్తామని తెలిపారు. ?గ్రామాల్లో ఫామ్ పాండ్స్ ఏర్పాటు చేసి చేపల పెంపకాన్ని చేపట్టడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని, రైతులకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ప్రతీ మండలంలో 800 చెరువులను గుర్తించి, అభివృద్ధి చేయాలని అన్నారు. గుర్తించిన పనుల వివరాలను మొబైల్ యాప్ ద్వారా వెంటనే అప్‌లోడ్ చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించుకుని, ఈరోజు రాత్రి లోపు డేటా అంతా ఆన్‌లైన్‌లో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. చెరువుల పునరుద్ధరణ, కాలువల పూడికతీత, ఫీడర్ ఛానల్స్ మరియు చెక్ డ్యామ్‌ల మరమ్మతులు వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఏఈలు, ఎం.పి.డి.ఓ.లు , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఈ సమావేశంలో దిశానిర్దేశం చేశారు. అలాగే, తేనెటీగల సంరక్షణ కోసం పూల మొక్కల పెంపకం చేపట్టాలని, 'సెమీ సర్కిల్ ట్రెంచ్' విధానంతో పచ్చదనాన్ని పెంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నీటి వనరుల సమగ్ర అభివృద్ధితో పాటు, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ ప్రాజెక్టుల ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో భూగర్భ జలవనరుల శాఖ, నీటిపారుదల శాఖ ఇంజినీరింగ్ అధికారులు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ మన అందరి బాధ్యత..పోలీస్ శాఖ




**పాడేరు టౌన్ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రం లో మహిళా సంరక్షణ నినాదాలతో పోలీసులు ఆధ్వర్యంలో బుధవారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో మహిళలు, మహిళ పోలీసులు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు తిరిగి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి మహిళా సంరక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివిధ చట్టాలు ,టోల్ ఫ్రీ నెంబర్లు నినాదాలు చేశారు. మహిళలు ఏ సమయంలో అయినా తమ సహాయం పొందవచ్చని ఈ సందర్భంగా పోలీసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల భద్రత పట్ల ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చారని మహిళల రక్షణకు పోలీస్ శాఖ నిరంతరం సేవలందిస్తుందని అన్నారు. మహిళలు గుడ్ టచ్ బాడ్ టచ్ నువ్వు తెలుసుకోవాలని అసభ్యకరంగా ఎవరైనా ప్రవర్తిస్తే వెంటనే వారి కుటుంబ సభ్యులకు గానీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో గాని తెలియజేయాలని అన్నారు. మహిళల భద్రతపై ప్రజలందరూ అవగాహన కలిగి ప్రవర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పాపి నాయుడు ఏఎస్ఐ సిబ్బంది మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు

## పిల్లల ఆరోగ్యం పట్ల తల్లులు శ్రద్ధ వహించాలి



**ఎలమంచిలి టౌన్ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** పుట్టినప్పటి నుండి 3వ సంవత్సరం వరకు శ్వేతమైన తల్లిపాలు ఇచ్చి పిల్లలు ఎదుగుదలకు ఆరోగ్యానికి తల్లిలు పూర్తి సహకారం అందించాలని అంగన్వాడి సూపర్వైజర్ రమ్య అన్నారు. శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో మంత్రి పాలెం పెద్దపెల్లి గ్రామాలకు సంబంధించి సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తల్లిదండ్రులకు పిల్లల పోషణ పట్ల అవగాహన కల్పించారు. పోషక విలు వలు గల ఆహారాన్ని అందించాలని, జంక్ ఫుడ్స్ జోలికి వెళ్ళకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దుంగా అచ్యుత రావు, నాసా వర్కర్లు మంగ, ఉదయ్, రమ ధనలక్ష్మి, భూలోక , మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలి : ఎన్.సి.డి అధికారి డా.జగన్ మోహన్



**పార్వతీపురం (గరుగుబిల్లి) , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** వేసవి నేపథ్యంలో దీర్ఘకాలిక వ్యాదిగ్రస్తుల ఆరోగ్యం పై మరింత శ్రద్ధ కనబర్చాలని జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. దళాయివలస లో సంచార చికిత్సా శిబిరాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అక్కడ దీర్ఘకాలిక రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు. బిపి, షుగరు కు మందులు వేసుకుంటున్న తీరు , తద్వారా ఏమేరకు వారి ఆరోగ్యం మెరుగు అవుతున్నది , అందుతున్న వైద్య సేవలపై స్వయంగా తెలుసుకున్నారు. ప్రతీ ఒక్కరి ఆరోగ్యపరమైన సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని, తగు పరీక్షలు నిర్వహించి, చికిత్స మందులు వారికి అందజేసి, వినియోగించు విధానాన్ని తెలియజేసి వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఎన్.సి.డి సర్వే నివేదికలు ఆన్లైన్ లో పరిశీలించారు. గర్భిణీతో మాట్లాడి ఆరోగ్య వివరాలు ఎం.సి.పి కార్డులో తనిఖీ చేశారు. వేసవి రీత్యా దీర్ఘకాలిక రోగులు, వృద్ధులకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తం చేయాలని ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు సూచిస్తూ పర్యవేక్షణ చేయాలన్నారు. ఓఆర్ఎస్ , ఇతర మందులు లభ్యతను పరిశీలించారు. ఉష్ణ సంబంధిత ఆరోగ్య సమస్యలు గుర్తిస్తే తక్షణమే స్పందించి ప్రాథమికంగా అవసరమైన చికిత్స అందజేసి ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ పి. హేమమాలిని, వైద్య సిబ్బంది జి. మౌనిక , హెచ్. శ్రీదేవి, 104 డిఈఓ బి. శంకరరావు, ఆశా తదితరులు ఉన్నారు.

## దొడ్డి శ్రీనివాసరావుకు ఎలమంచిలి మాజీ మున్సిపల్ చైర్మన్ రమకుమారి పరామర్శ



**మునగపాక , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** ఎలమంచిలి నియోజకవర్గం మునగ పాక మండలంలోని నాగులపల్లి గ్రామానికి చెందిన మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు ,అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ దొడ్డి శ్రీనివాసరావుతల్లి జగ్గయమ్మ అకాల మరణం చెందడంతో బుధవారం విశాఖ డైరీ డైరెక్టర్. మాజీమున్సిపల్ చైర్మన్ పిల్లా రమ కుమారి యలమంచిలి మాజీ జెడ్పీటీసీ అడారి చిన్న అచ్చుతాపురం మాజీ జెడ్పీటీసీ జనపరెడ్డి శ్రీనివాసరావు ,ఆడారి వెంకట దొడ్డి శ్రీనివాస రావుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చదివించాలి : ఎమ్మెల్యే బోనెల



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 :**బడి ఈడు గల పిల్లలను తమ తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే చదివించి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. పార్వతీపురం మండలం చొక్కాపు వానివలస గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూ. 13.5 లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించిన అదనపు పాఠ శాల గదులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో రోడ్లు ప్రారంభోత్సవాలకు వెళుతున్నప్పటికీ, పాఠశాల భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తే తనకెంతో ఆనందంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రియతమ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థు లకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, దుస్తులు, బూట్లు, బ్యాగులు, పాఠశాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపా యాలను కల్పిస్తున్నారన్నారు. అలాగే ఇంటిలో చదువుకున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద నిధులు అందజేస్తున్నా రన్నారు. ఈ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎంతో మంది ఉన్నత విద్య నభ్యసించి పెద్ద ఉద్యోగాల్లో స్థిరపడి నట్టు ఇక్కడికి వచ్చినవారు చెబుతుంటే తనకెంతో ఆనందం గా ఉందన్నారు. ఈ గ్రామంలో స్మశాన వాటికకు రోడ్డు వేయాలని ప్రజలకు కోరినందున ఈ సమస్యను మే నెల మొదటి వారం లో శంకుస్థాపన చేసి ఈ సమస్య పరిష్కారం చేస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధ్వానంగా మారిన రహదారి..
## అకాల వర్షాలతో కోతకి గురైన ఒనుకొండ రోడ్డు



**అనంతగిరి , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం రహదారులు మారుమూల గ్రామాలకు పట్టుకొమ్ము లాంటిది అటువంటి రహదా రులు పాడైపోతే గ్రామీణ అభివృద్ధి ఆర్థిక వ్యవస్థ కుంటిపడే అవశ్యకత ఎంతైనా ఉంది లుంగపర్తి పంచాయితీ కోటి 20 లక్షలు పంచాయతీరాజ్ నిధులతో సుమారు 6.5 కిలోమీటర్ల పొడవు మెట్టువలస నుండి ఒనుకొండ వరకు నిర్మించిన రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పూర్తిగా మట్టి కొట్టుకుపోవడంతో కోట్లు ఖర్చుపెట్టిన ఫలితం లేకుండా పోయింది .ఒనుకొండ గ్రామంలో 35 గిరిజన కుటుంబాలు జీవిస్తున్నారని నిత్యవసర సరుకులు రేషన్ వంటివి మరియు ఆసుపత్రికి వెళ్లాలన్న ఇదే ప్రధాన రహదారి కావడంతో 108 అంబులెన్స్ ఆటోలు ద్వి చక్ర వాహనాలు రాకపోకలకు ఆంతరయం కలుగుతుందని పాదచారులు రాళ్లు రప్పలపై నడవవలసి వస్తుందని రోడ్డు బాగు లేని కారణంగా రాత్రిపూట ఏ క్షణంలో ఎక్కడ జారీ పడతామన్న భయంతో తప్పని పరిస్థితుల్లో ప్రయాణించవలసి వస్తుందని గతంలో ఎన్నడూ లేని రోడ్డు సౌకర్యం మన గ్రామానికి రావడం తో చాలా సంతోషించామని అదే రోడ్డు ఉన్నపలంగా భారీ వర్షాల కారణంగా కోతకి గురి అవ్వడంతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నామని లుంగపర్తి గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ జన్ని సన్యాసిరావు మరియు గ్రామస్తులు గేమేలి రాంబాబు గేమేలి చెన్నయ్య గేమిలి దేముడు పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు

# మంత్రిపాలెం రెవెన్యూ పరిధిలో ప్లాన్ వద్దు!..ప్యాకేజీయే ముద్దు

### భారీగా టౌన్ ప్లానింగ్ ఆదాయానికి గండి





**పరవాడ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :**అనకాపల్లి జిల్లా పరవాడ మండలం జివిఎంసి పరిధి 85 వ వార్డు మంత్రి పాలెం రెవిన్యూ ఏపీ టిట్కో ఇళ్ల సముదాయం వెనుక భాగంలో అనధికార నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. గతంలో ఈ గ్రామం జీవీఎంసీ లో విలీనం కాకముందు గ్రామీణ నిరు పేదలకు గృహాలు ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే ప్రభుత్వం ఇటీవల ఈ ప్రాంతం లో ట్రై జంక్షన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది .దీంతో అక్రమార్కులు . కొంతమంది తమకు గతంలో ఇచ్చిన పట్టా స్థలాల్లో ఇల్లు నిర్మించు కున్నా అదే పట్టా స్థలాల్లో పై అంతస్తులు కూడా ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. దీంతో టౌన్ ప్లానింగ్ ఆదాయానికి భారీగా గండిపడే అవకాశం ఉంది.నియంత్రించాల్సిన టౌన్ ప్లానింగ్ సెక్రటరీ ప్యాకేజీఏ ముద్దు అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. దగ్గరుండి మరీ అనాధికార నిర్మాణాల పిల్లల స్లాబులు వేయిస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.ప్లాన్ తీసుకోని ఇంటి యజమానులు వద్ద ప్యాకేజీ మాట్లాడుకొని టౌన్ ప్లానింగ్ సెక్రెటరీ అనాధికార నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ సెక్రటరీ తన రూటే సపరేటు అన్న రీతిలో ప్లానింగ్ కన్నా కరెన్సీ కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు తీసుకోని ఇళ్ల నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. టౌన్ ప్లానింగ్ ఆదాయానికి గండి పడకుండా చూడాల్సిన బాధ్యత ఉన్నతాధికారులదే అని స్థానికులు పేర్కొంటున్నారు. అనుమతులు లేని నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడానికి ప్రజా సంఘాలు సిద్ధమయ్యాయి.

# ఇంటర్ లో సత్తా చాటిన పేద విద్యార్థినికి అభినందన



**గాజువాక , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఓ పేదింటి విద్యార్థిని ప్రతిభ కనబరిచి పలువురి నుంచి ప్రశంసలు అందుకుంది.గాజువాక 65వ వార్డు సంజీవిగిరి కాలనీ చెందిన రొంగలి గోపికృష్ణ,అచ్యుత భవానీ దంపతుల కుమార్తె లక్ష్మి సహస్ర రాధిక గాజువాకలోని ఎన్నారై జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతోంది..ఈ విద్యార్థిని ఇంటర్మీడిట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 470 మార్కులు గాను 464 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచింది.ఈ మేరకు దయాల్ నగర్ సూర్యచంద్ర ఎన్క్లేవ్ అపార్ట్మెంట్లో కొలువై ఉన్న వరసిద్ధి వినాయక ఆలయంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి,మాజీ కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు ఆ విద్యార్థినిని సన్మానించి అభినందిం చారు.పేద కుటుంబంలో జన్మించిన సహస్ర అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని, ఆ దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు. విద్యార్థికి కావల్సిన సహకారాన్ని అందిస్తామని చెప్పారు.కార్యక్రమంలో కళాశాల డీజీఎం డి.నానాజీ, ప్రిన్సిపల్ ఎం.రామారావు,ఏఓ వివిఎన్. నాయుడు,కేకే మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల నేత వీరుయాదవ్ మరణం దివ్యాంగులకు తీరని లోటు



**అనకాపల్లి , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మాత్రపల్లి వీరుయాదవ్ మరణం దివ్యాంగుల సమాజానికి తీరని లోటుని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కొణతాల హరనాథ్ బాబు అన్నారు. ఇటీవల మృతి చెందిన వీరుయాదవ్ నివాసం వద్ద బుధవారం సంతాపసభ జరిగింది. ముందు గా వీరుయాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేచి పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. కొంతసేపు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వైసీపీ యువజన విభాగం నాయకులు జాజుల రమేష్, జనసేనపార్టీ నాయకులు చదరం నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు వై. ఎన్ భద్రం, రాజన దొరబాబు, ప్రజా రాజకీయ వేదిక వ్యవస్థాపకులు కనిశెట్టి సురేష్ బాబు, జి. బాలు, బిఎస్పి నాయకులు ముత్యాలరావు, పలువురు ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు. దివ్యాంగుల కోసమే కాకుండా ఇతర ప్రజా సమస్యలపైన ఆయన పని చేశారన్నారు. వీరుయాదవ్ మరణం అనేక మందిని తీవ్ర వేదనకు గురిచేసిందన్నారు. దివ్యాంగులకు సమస్యలు వస్తే వాటి పరిష్కారానికి ముందుండేవారన్నారు. ఉన్నతాధికారు లతో వారి సమస్యలను చర్చించి నిరంతరం పరిష్కరించే ప్రయత్నం చేయటం జరిగేదన్నారు. చివరి శ్వాస వరకు దివ్యాంగులు సమస్యలు కోసం పనిచేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, వివిధ ప్రాంతాల దివ్యాంగులు పాల్గొన్నారు.

# మారుతున్న నేరాలకు అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

## విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



**విజయనగరం టౌన్ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** విజయనగరం జిల్లాలో వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న పోలీసు అధికారులతో ఏప్రిల్ 15న జిల్లా పోలీసు కార్యాలయంలో నేర సమీక్ష సమావేశాన్ని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ నిర్వహించి, దర్యాప్తులో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎన్.డి.పి.ఎస్., పోక్సో, అట్రాసిటీ, మిస్సింగు, రోడ్డు ప్రమాద కేసులను, సోషల్ మీడియా కేసులను, హిస్టరీ షీట్లును సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - మారుతున్న కాలంతోపాటు నేరస్థులు కొత్త పంథాలను ఎంచుకోవడంతో కొత్త తరహా నేరాలు నమోదవుతున్నాయన్నారు. అధికారులు వాటిని ఛాలెంజ్ గా స్వీకరించి, ఆయా కేసుల మిస్టరీని ఛేధించేందుకు అధికారులు నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని, సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు. సోషల్ మీడియా వేదికగా ధూషణలకు పాల్పడుతూ, వ్యక్తిత్వ హననంకు పాల్పడడం, సోషల్ మీడియాను దుర్వినియోగం చేయడంను తీవ్రంగా పరిగణించాలన్నారు. అటువంటి వ్యక్తులను గుర్తించి, కేసులు నమోదు చేయాలని, సాంకేతికతను వినియోగిస్తూ దర్యాప్తు చేపట్టి, నిందితులు శిక్షించబడే విధంగా సాక్ష్యాలను, సాంకేతిక ఆధారాలను సేకరించి, బాధ్యులైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి నియంత్రణ, మహిళల భద్రత, సైబరు నేరాల నియంత్రణకు ప్రాధాన్యత కల్పించాలని, నేరాలకు పాల్పడే వ్యక్తులపై కేసులు నమోదు చేస్తూనే, నేరాలకు పాల్పడడం వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు వివరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కొద్ది రోజుల్లో రానున్నందున అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, క్షేత్ర స్థాయిలో నిఘా వ్యవస్థను ఏర్పరుచుకోవాలని, గ్రామ సందర్శనలు తరుచూ చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు గంజాయి, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను వివరించాలని, మహిళలు, బాలలు, రహదారి, సైబరు భద్రత గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీసు సేవలను వారికి చేరువ చేయాలని, జవాబుదారి తనంతో పని చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో సమాచార సేకరణకు, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాల్లో మహిళా సంరక్షణ పోలీసుల (ఎం.ఎస్.పి) సేవలను వినియోగించుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. నేరాలు జరగకుండా రాత్రి గస్తీని, పెట్రోలింగును ముమ్మరం చేయాలని, నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. దర్యాప్తు చేపట్టే అన్ని కేసుల్లోను ఈ-సాక్ష్య యాప్ ను వినియోగించాలని, ఫోటోలను, వీడియోలను ఈ-సాక్ష్యలో నిక్షిప్తం చేయాలన్నారు. కొత్త క్రిమినల్ చట్టాలకు అనుగుణంగా గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల్లో అభియోగ పత్రాలను నిర్దిష్ట సమయంలోగా ఆయా న్యాయస్థానాల్లో దాఖలు చేయాలన్నారు. మైనరు డ్రైవింగు, హెల్మెట్ ధారణ, డ్రంకన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగుపై ప్రత్యేక దృష్టి పెట్టి, కేసులు నమోదు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. నేరాలను నియంత్రించుటలో హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులు, పాత నేరస్థుల కదలికలపై పెట్టే నిఘా పెట్టాలన్నారు. వివిధ పోలీసు స్టేషనుల్లో నమోదై, దర్యాప్తులో ఉన్న కేసులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా సమీక్షించి, ఆయా కేసుల్లో పురోగతిని అధికారులను అడిగి తెలుసుకొన్నారు. గ్రామ స్థాయిలో గంజాయి సేవించే వారిని గుర్తించి, వారికి గంజాయిని విక్రయించే వారి వివరాలు రాబట్టి, వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు. వివిధ పోలీసు స్టేషన్లలో నమోదై, దర్యాప్తులో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసులు, పోక్సో కేసులు, ఎన్డీపిఎస్, మిస్సింగు, మహిళలపై జరుగుతున్న దాడుల కేసులను, గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎన్ఫోర్సుమెంటు కేసులను జిల్లా ఎస్పీ సమీక్షించి, దర్యాప్తు పెండింగులో ఉండుటకుగల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, దర్యాప్తు పూర్తి చేయుటకు అధికారులకు జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేసారు. మిస్సింగు వ్యక్తులను ట్రేస్ చేయుటకు, నాన్ బెయిలబుల్ వారంట్లను ఎగ్జిక్యూట్ చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిఎస్పీలు ఆర్.గోవిందరావు, ఎస్.రాఘవులు, ఎం.వీరకుమార్, న్యాయ సలహాదారులు వై.పరశురాం, పలువురు సిఐలు, వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సూచనలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఏపీఎం అప్పలరాజు



**కొయ్యూరు , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శ కాలకు అనుగుణంగా, 'సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫార్మేషన్' సంస్థ ఆధ్వర్యంలో కొయ్యూరు మండలం, రావణాపల్లి పంచాయతీ లోని తోటలూరు గ్రామంలో బుధవారం బ్యాంకింగ్ సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల ఏపీఎం అప్పలరాజు మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలు ఆర్థిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం అందించే సలహాలను పాటించడం ద్వారా ఆర్థిక స్వయంప్రతిపత్తి సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన లలో చేరి బీమా రక్షణ పొందాలని సూచించారు.

వృద్ధాప్య భరోసా కోసం అటల్ పెన్షన్ యోజనలో, ఆడపిల్లల భవిష్యత్తు కోసం సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను ప్రారంభించాలని కోరారు. సామాన్యుల ఆర్థిక వృద్ధి కోసం ఆర్బీఐ అనేక రాయితీలు, సేవలను అందిస్తోందని, వాటిని క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు ఈ సదస్సులు దోహదపడతాయని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సలహాదారులు అర్జున్ రెడ్డి, శోభన్ బాబు, దేవీలాల్ తదితరులు పాల్గొని బ్యాంకింగ్ లావాదేవీలు, డిజిటల్ పేమెంట్స్, మోసగాళ్ల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమం సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫార్మేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ వి.ఆంజనేయులు, ప్రాజెక్టు మేనేజర్ వి.అశోక్ కుమార్, స్టేట్ కో-ఆర్డినేటర్ హరి, డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ బాలకృష్ణ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించబడింది.

## మోడీజీ సంకల్పించిన నారీ శక్తి వందన్ అధినియం విజయవంతం చేయాలి

- ప్రముఖ వ్యాపారవేత్త, బిజెపి నాయకులు వెంకటేశ్వరరావు
- బస్సులను జండా ఊపి ప్రారంభించిన వెంకటేశ్వరరావు

**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నారీ శక్తి వందన్ అధినియం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహిళలకు ప్రముఖ సంఘ సేవకులు, పారిశ్రామికవేత్త, బిజెపి నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) పిలుపు నిచ్చారు. ఎలమంచిలిలో జరుగు బిజెపి పార్టీ జిల్లా మహిళా సభకు అనకాపల్లి నుంచి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భారీగా జన సమీకరణ చేశారు. సభకు హాజరు కావడానికి వందలాది మహిళలకు బస్సులు, ఇతర వాహనాలు ఏర్పాటు చేశారు. వాహనాలను ప్రారంభించే క్రమంలో అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ద్వారపరెడ్డి పరమేశ్వరరావు, బొడ్డేడ నాగేశ్వరరావుతో కలిసి జండా ఊపి ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర





ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమం, రాజ్యాధికారం కోసం అనేక అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టి, విజయవంతం చేశారన్నారు. నారీ శక్తి వందన్ అధినియం అద్భుత కార్యక్రమం ద్వారా మహిళల 33 శాతం రిజర్వేషన్ అంటే మహిళా శక్తికి గౌరవం, మహిళల స్వరానికి బలం, దేశ నిర్ణయాల్లో సముచిత స్థానం కల్పించడమే ధ్యేయంగా భారత దేశప్రధానమంత్రి నరేంద్ర మోడీ పనిచేస్తున్నారన్నారు. మహిళా సాధికారతకు మరొక గొప్ప మైలురాయిగా మహిళా శక్తి వందన్ కార్యక్రమం, అని చారిత్రాత్మక నిర్ణయం నారీ శక్తి వందన్ అధినియం కార్యక్రమమని, ఈ చట్టం ద్వారా మహిళలకు 33 శాతము రిజర్వేషన్ కల్పించడం ప్రధానమన్నారు. మోడీ మహిళల కోసం తీసుకుంటున్న ఈ ప్రత్యేక చర్యలతో మహిళల దిశ దశ మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాయుబోయిన నర్సింగ్ యాదవ్, గ్రేపూరి రాజు, సీతారామారావు భారీ ఎత్తున మహిళలు, ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## కిశోరి వికాసం ప్రాంతీయ స్థాయి వర్క్‌షాప్ విజయవంతం

**విశాఖ సిటీ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** విశాఖ జిల్లా మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ సారథ్యంలో "కిశోరి వికాసం" ప్రాంతీయ స్థాయి వర్క్‌షాప్ విజయవంతంగా బుధవారం నిర్వహించారు. విశాఖపట్నం నగరంలోని పాప హోమ్ లో ఈ కార్యక్రమం కిశోర బాల బాలికల సాధికారత, భద్రత, విద్యా కొనసాగింపు, నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి ముందు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హామూర్యకుమారి వర్చువల్ విధానంలో పాల్గొని, కిశోర బాల బాలికల సమగ్ర అభివృద్ధి కోసం అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి మిషన్ వాత్సల్య సంయుక్త డైరెక్టర్ శిరీష ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి, కిశోరి వికాసం కార్యక్రమ లక్ష్యాలు, మార్గదర్శకాలు, వేసవి శిబిరాల నిర్వహణ విధానంపై పాల్గొనేవారికి సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ సీనియర్ కన్సల్టెంట్ నరసింహమూర్తి, యునిసెఫ్ సీనియర్ కన్సల్టెంట్ మేరీ జాన్స్, పడాల చారిటబుల్ ట్రస్ట్ సీఈఓ ప్రసాద్ పాల్గొని, కిశోరి వికాసం కార్యక్రమ అమలు విధానం, యువతతో అవగాహన పెంపు, సమర్థవంతమైన కార్యాచరణపై శిక్షణ, మార్గదర్శకత్వం అందించారు.

## మత్స్య గేడ్డ మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల నష్ట పరిహారం చెల్లించాలి

**- ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి డిమాండ్**



**పెదబయలు , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** మధ్య గడ్డ ఈతకు వెళ్లి ముగ్గురు గిరిజన చిన్నా రులు మృతి చెందిన ఘటనపై ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి, బాధితులకు తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్ప ర్సన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. పెద బయలు మండలం, పన్నెడ గ్రామానికి చెందిన మృ తులు కోడా ప్రదీప్ (10), గల్లోంగి హర్షిత (10), పాంగి బబ్లు (10) కుటుంబ సభ్యులను వారు పరా మర్శించి, ఓదార్చారు. బాధిత కుటుంబాలకు వ్యక్తిగత సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్న వయసులోనే ముగ్గురు చిన్నారులు మృత్యువాత పడటం అత్యంత బాధాకర మన్నారు. ఘటన జరిగిన తర్వాత గ్రామ సచివా లయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు వచ్చారా? అని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో బాధితులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు గుర్తుచేశారు. మృతి చెందిన ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇటీవల హుకుం పేట మండలం మాలగుమ్మి జలపా తంలో ముగ్గురు యువ తులు మృతి చెందిన ఘటన మరువకముందే.. ఇప్పుడు పెదబయలు మత్స్యగె డ్డలో మరో ముగ్గురు మరణించడం దిగ్భ్రాంతిని కలి గించిందని జల్లిపల్లి సుభద్ర, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి. ఒంటిపూట బడులు ఉండటం, ఎండల తీవ్రత పెర గడంతో విద్యార్థులు చెరువులు, గెడ్డల వద్దకు వెళ్తున్నారని.. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉ ండాలని సూచించారు. ప్రమాదకరమైన జలపా తాలు, గెడ్డలు, పర్యాటక ప్రాంతాల వద్ద పోలీస్, రెవెన్యూ, టూరిజం, ఐటీడీఏ అధికారులు తక హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా జిల్లా ఉ న్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు ఎంవీవీవీఎస్. నర్సింగమూర్తి, జగబం ధు, మండల అధ్యక్షులు పాంగి పద్మారావు, నాయ కులు సందడి కొండబాబు, గంపరాయి సూరయ్య, డడియా రాంబాబు, రూడ లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ తిరుపతి జి. మాలన్న తదితరు లు పాల్గొన్నారు

## జిల్లా బీజేపీ అగ్రనేతల అపూర్వ భేటీ

**ఎలమంచిలి , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** నూతనంగా బిజెపి పార్టీలోకి వచ్చిన ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు ను బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుందనీ పార్టీ మరింత బలపడుతుందని అన్నారు.ప్రముఖ వ్యాపారవేత్త, ఎం వి ఆర్ ట్రస్ట్ అధినేత మరియు బిజెపి ముఖ్య నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) బుధవారం పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు నేతృత్వంలో విశాఖలోని డెయిరీ వేదికగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడారి ఆనంద్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు, ఒకే వేదికపై ఇద్దరు బలమైన నాయకులు కలవడంతో రాజకీయ సందడిగా మారింది. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ఒకరికొకరు పుష్పగుచ్ఛాలు ఇచ్చుకొని, శాలువాలు కప్పికొని, ఆత్మీయంగా సత్కరించుకున్నారు.

# తమ హక్కులు సాధించుకునేందుకు రైతులు సంఘటితం కావాలి

**- ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముర్రాపు సూర్యనారాయణ పిలుపు**

**మునగపాక , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** తమ హక్కులు సాధించుకునేందుకు రైతులందరూ సంఘటితం కావాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముర్రాపు సూర్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక పిఎసిఎస్ ఫంక్షన్ హాల్ నందు ఏపీ రైతు సంఘం మండల మహాసభ జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతులు కు గిట్టుబాటు ధరలు లేక వ్యవసాయ రంగం నానాటికి సంక్షోభంలో కూరుకుపోతోందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఈ పరిస్థితి మరీ ఎక్కువగా ఉ ందన్నారు. అప్పులు చేసి పంటలు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందన్నారు.హా విపత్తులు వచ్చినప్పుడు ముందుగా నష్టపోయేది రైతులు మాత్రమేనని ఆవేదన వ్యక్తపరిచారు.హా ఒకపక్క కంపెనీల పేరుతో కార్పోరేట్స్ రైతుల నుండి కారు చౌకగా భూములను లాక్కొని కంపెనీల కట్టకుండా ఆ భూముల ద్వారా బ్యాంకుల నుండి కోట్లాది రూపాయలు రుణాలు పొందుతున్నారని ఆరోపించారు. భూములు కోల్పోయిన రైతులకు పరిహార ఇచ్చే విషయం



లో భూసేకరణ చట్టాలను ప్రభుత్వాలు పట్టించుకోని పరిస్థితి ఉందన్నారు. ప్రశ్నించిన రైతు సంఘాల నేతలపై అక్రమ కేసులు పెట్టి జైల్లో నిర్బంధిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఇది ఇలా ఉండగా అమెరికా, ఇరాన్ యుద్ధం వలన ఎరువుల కొరత ఏర్పడి రేట్లు మరింత పెరిగి వ్యవసాయం పండించలేని పరిస్థితి ఉందన్నారు. భూములు విలువలు పెంచు కోవాలన్న, గిట్టుబాటు ధరలు కావాలన్నా, గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు రైతులు రైతు సంఘాలలో చేరి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విస్తరణలో భూములు కోల్పో తున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర లు కల్పించాలని, విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, పాడి రైతులకు పాల రేట్లు పెం చాలని, డైరీ అక్రమాలపై ప్రభుత్వం వేసిన కమిటీ సారాంశం బయట పెట్టాలనే భవిష్యత్తు పోరాటాలు చేసేందుకు మహాసభ తీర్మానించింది. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రీ అప్పారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం అప్పలరాజు, కోశాధికారి గండి నాయన బాబు, సహాయ కార్యదర్శి ఎస్వీ నాయుడు, సంఘ మండల గౌరవాధ్యక్షులు ఎస్ బ్రహ్మాజీ, రైతు సంఘం నాయకులు కాండ్రేగుల రామ సదాశివరావు, ఎస్ కన్నుమ నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు విల్లూరి నూక నర్సింగరావు, సరగడం నాగేశ్వరరావు, పెంటకోట సత్యనారాయణ, కాండ్రేగుల నాయుడు, అల్లవరపు లోవేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చేందుకు 'అన్న క్యాంటీన్' రూ.5 లకే పోషకాహార భోజనం

**- గిరి ప్రాంత ప్రజలకు అన్నపూర్ణ సేవలు**
**- రూ.61 లక్షలతో నిర్మించిన అన్నా క్యాంటీన్ నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి**



**పాడేరు, టౌన్ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** గిరిజన ప్రాంత ప్రజల, పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న క్యాంటీన్ సేవలు పాడేరు గిరి శిఖర ప్రాంతంలో అందుబాటులోకి వచ్చాయని, పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పాడేరు పాత బస్టాండ్ రైతు బజార్ ప్రాంగణంలో రూ. 61 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన అన్న క్యాంటీన్ భవనాన్ని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు మరియు అల్లూరి జిల్లా ఇంచార్జ్ మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ నిషాంతి. టి,జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, జీసీసీ చైర్మన్ తో కలిసి మంత్రి బుధవారం ఉదయం అన్న క్యాంటీ న్ ప్రారంభించారు. ఈ క్యాంటీన్ ద్వారా పేద ప్రజలకు అత్యల్ప ధరకే భోజనం, కేవలం రూ. 5/– లకే నాణ్యమైన, రుచికరమైన మరియు పరిశు భ్రమైన భోజనాన్ని ప్రభుత్వం ఈ క్యాంటీన్ ద్వారా అందిస్తోందని, అన్నపూర్ణ సేవలు కూలీలు, నిరుపేదలు, మరియు దూర ప్రాంతాల నుండి వచ్చే గిరిజనులకు ఈ పథకం ఒక వరమని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యంగా పేదవాడి ఆకలిని గుర్తించి, పౌష్టికాహారాన్ని తక్కువ ధరకే అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి మాట్లా డుతూ.. "గతంలో మాదిరిగానే మళ్ళీ పేద ప్రజల ముంగిటకు అన్నపూర్ణ సేవలను తీసుకువచ్చాం. ముఖ్యంగా పాడేరు వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న పేదలకు ఈ రూ.5 భోజనం ఎంతో ఊరటనిస్తుందని, పారదర్శకతతో, నాణ్యతతో ఈ సేవలు నిరంతరం కొనసాగుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ అనుమతులతో విశాఖపట్నం హరే కృష్ణ ఫౌండేషన్ వారు వి ఎస్ కె శర్మ జోనల్ కో ఆర్డినేటర్ పర్యవేక్షణలో ప్రజలకు అందుబాటులో ఈ భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతిరోజు 350 మంది పేదవారికి ఈ కార్యక్రమం ద్వారా భోజనం అందుతుందని తెలిపారు.

ప్రారంభోత్సవం ఆనంతరం మంత్రి , జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా పేదవారికి భోజనం వడ్డించి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిషాంతి. టి, జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆది త్య వర్మ, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్,మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, ట్రైకార్ డైరెక్టర్ కె కృష్ణారావు, జిసిసి డైరెక్టర్ బోర్ర నాగరాజు స్థానిక ప్రజాప్రతినిధులు, పురపాలక శాఖ అధికారులు మరియు గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీ లో ఫేషియల్ పద్ధతిని రద్దు చేయాలి

**అరకులోయ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** అరకులోయ మండలం సుంకరమెట్ట పంచాయతీలో బుధవారం నిర్వహించిన ఎంజీఎంఆర్ఈజీఎస్ గ్రామ సభలో ఫేసియల్ పద్ధతిని రద్దుచేసి పాత పద్ధతిలోనే కొనసాగించాలని గ్రామసభ ప్రత్యేక అధికారి శివప్రసాద్ కు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు, సుంకరమెట్ట మాజీ సర్పంచ్ చినబాబు లు ఉపాధి కూలీలతో కలసి మెమోరండం అందజేశారు. ఈసందర్భం గా వారు మాట్లాడుతూ అరకులోయ మండలం సుంకరమెట్ట పంచాయతీ పెదగంగుడి గ్రామములో బుధవారం నిర్వహించిన గ్రామసభ లో ఉపాధి హామీ కూలిలు పాల్గోన్నారు.

ఈ గ్రమసభలో పాల్గొన్న ఉపాధి కూలిలు ప్రస్తుతం ఉపాధి హామీ చట్టంలో మార్పు చేసి గిరిజన ప్రాంతంలో ముఖ హాజరు (ఫేషియల్ ) రెండుపూటలు పని రెండు పూటల హాజరు గ్రూప్ ఫోటోలు అప్లోడ్ చేయాలని నిబంధనలు పెట్టడం వలన గిరిజన ప్రాంతంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిబంధనలు వలన కూలీలకు సకాలంలో హాజరు చేసుకోవడానికి ఇబ్బందిగా ఉంటుందని ఉపాధి హామీ కూలీలు గ్రామసభ ప్రత్యేక అధికారికి తెలియజేశామన్నారు. అలాగే పనిముట్లు పంపిణీ చేయాలని ప్రతి గ్రామానికి కూలీలకు సరిపడ్డ ఐడి లు పంచాయతీ పరిధిలోఇవ్వాలన్నారు. కేంద్రం 90 శాతం నిధులు కేటాయించాలని సందర్భంగా డిమాండ్ చేశారు.

# పశువులకు వ్యాక్సిన్, బ్లడ్ శాంపిల్, ముమ్మరం చేస్తున్న పశుసంవర్ధక శాఖ డాక్టర్ మోక్ష

**- పశువులు మృతి చెందిన రైతు కుటుంబాలకు, నష్ట పరిహారం**

**చెల్లించాలి : ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ**



**పెదబయలు , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** పశువులు చనిపోకుండా ముందస్తుగా పెదబయలు మండలం గోమంగి సరియాపల్లి, డెంగ్రాయిపుట్టు, మరియు బొంగరం పంచాయతీ మొట్టలగుమ్మి గ్రామాల లో పశువులకు బ్లడ్ శాంపిల్, టీకాలు,ముమ్మరం చేస్తున్న పశు సంవర్ధక శాఖపెదబయలు ఇన్చార్జి డాక్టర్ మోక్ష ఆమె మాట్లాడుతూ: గోమంగి గ్రామాలలో గాంధ పువ్వులు తినడంతో పశువులు మృత్యువాత పడు తుందని, రైతులు తమకు సమాచారం అందించడంతో పశువులు చనిపోకుండా ముందస్తుగా , పశువులకు బ్లడ్ శాంపిల్, టీకాలు, మరియు రైతులకు అవగాహన కల్పిస్తూ వ్యాక్సిన్ ముమ్మరం చేస్తున్నామని డాక్టర్ అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ మాట్లాడుతూ: తొలకరి వర్షం సమయంలో గోమంగి పంచాయతీ పలు గ్రామాలలో తదితర పంచాయతీ గ్రామాలలో గంధ పువ్వులు తిని పశువులు ఎక్కువగా మృతి చెందుతు ందని, ప్రభుత్వ ం అధికారులు వాటిపై పరిశోధన చేసి, రైతుల పశువులు మృత్యువాత పడకుండా కాపాడాలని, ఇప్పటి వరకు పశువులు చనిపోయిన రైతు కుటుంబాలకు నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రుడకోట జెడి ఓ మరియా, ఏ హెచ్ ఏ సుబ్రహ్మణ్యం, ఏ హెచ్ ఏ రాజు, ఏ హెచ్ఏ శేఖర్, ఎం ఏ విసి పెరవేట్ కుమారి, మరియు రైతులు కుంబిడి గణపతి రావు, కుంబిడి కోటి బాబు, కె.శివ బాబు, కె.నాగేంద్రబాబు, కె.మురళి తదితరులు పాల్గొన్నారు.

# నాపై నమ్మకంతో మరోసారి రాష్ట్ర అధ్యక్షులు పదవి అప్పగించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

**పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన యువనేత**

**నారా లోకేష్ కి శుభాకాంక్షలు : తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత పల్లా శ్రీనివాసరావు**



**గాజువాక , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** నాపై నమ్మకముంచి రెండోసారి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన నవ్యాంధ్ర శిల్పి, తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.పల్లా శ్రీనివాసరావు ఒక ప్రకటన లో తెలియచేశారు.అట్టడుగు వర్గాలకు, బీసీలకి రాజకీయంగా అండగా నిలబడటం ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యం. ఒక బీసీ బిడ్డగా నాకు ఈ స్థాయి గుర్తింపు లభించిందంటే అది చంద్రబాబు గారి దూరదృష్టి, బీసీల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనం. కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా, సీనియర్ల అనుభవాన్ని గౌరవిస్తూనే యువతను ప్రోత్సహిస్తూ తెలుగుదేశం పార్టీని భవిష్యత్ తరాలకు ఒక తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా సగర్వంగా తెలియజేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ నవశకానికి వారధిగా, కోట్లాది మంది కార్యకర్తల ఆశల ఆశాకిరణంగా ఎదిగిన యువనేత నారా లోకేష్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టడం హర్షణీయం. తన అసాధారణ పనితీరుతో, చెక్కుచెదరని సంకల్పంతో అటు పార్టీ క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని, ఇటు యువతరాన్ని ఏకతాటిపైకి తెచ్చిన లోకేష్ నియామకం టీడీపీ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం. నాయకత్వం అంటే కేవలం పదవి కాదు, అంకిత భావంతో కూడిన బాధ్యత అని నిరూపించిన ఆయన, రాబోయే రోజుల్లో పార్టీని మరిన్ని విజయ తీరాలకు చేర్చడం ఖాయం. టీడీపీలో కార్యకర్తే అధినేత. సామాన్య కార్యకర్తకు కూడా జాతీయ, రాష్ట్ర స్థాయి బాధ్యతలు ఇచ్చే ఏకైక పార్టీ టీడీపీ అని మరోసారి రుజువైంది. సామాన్య మండల అధ్యక్షురాలిని, క్లస్టర్ ఇంఛార్జీలను పార్టీలో అత్యున్నత కమిటీ అయిన పోలిట్ బ్యూరోలో స్థానం కల్పించడం హర్షణీయం. జాతీయ, రాష్ట్ర కమిటీల్లో నూతనంగా నియమితులైన నాయకులకు హృదయపూర్వక అభినందనలు.

ఎంపిక కావడం శ్రమ, నిబద్ధత, పార్టీ సిద్ధాంతాలపట్ల ఉన్న అనురాగానికి గుర్తింపు. నాయకత్వం ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ తెలుగుదేశం పార్టీ అన్ని స్థాయిల్లో మరింత బలపడుతుందని, ప్రజాసేవలో స్ఫూర్తిని కల్గిస్తుందని ఆశిస్తున్నానుఅని అన్నారు.ప్రభుత్వం, పార్టీ,చేపట్టబోయే బాధ్యతల్లో విజయం సాధించాలని పార్టీ తరఫున, కార్యకర్తల తరఫున శుభాకాంక్షలు తెలియచేశారు.

# ఏకశిలతో అయ్యప్ప ఆలయంలో ఆధ్యాత్మిక విశిష్టత కలిగిన "పదునెట్టంబడి "

**- 18 మెట్లుఎక్కి అయ్యప్ప దర్శనం చేసుకునేందుకు మండల దీక్ష**



**ఎస్. రాయవరం , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** అయ్యప్ప స్వామి ఆలయంలో అత్యంత పవిత్రమైన, ఆధ్యాత్మిక ప్రత్యేకత కల్గిన 18 మెట్లును (పదునెట్టాంబడి) ఏకశిలతో ఏర్పాటు చేయటంతో మండల కేంద్రమైన ఎస్. రాయవరం లో ఈనెల 26 న ప్రారంభించనున్న అయ్యప్ప స్వామి ఆలయం విశిష్ఠత ను సంతరించుకుంది. 41 రోజులుపాటు కఠినమైన మండల దీక్ష చేసి, ఇరుముడి తలపై ధరించిన వారుమాత్రమే ఈ18 మెట్లును ఎక్కడానికి అర్హులు. ఆలయ ప్రారంభం రోజున అరుదైన 18మెట్లు ఎక్కి స్వామివారిని దర్శించు కునేందుకు గాను ఎస్. రాయవరం గ్రామానికి చెందిన పలువురు అయ్యప్ప భక్తులు మండలదీక్ష చేపట్టారు.ఈ 18 మెట్లు మనిషిలోని వివిధ అవస్థలను, ప్రకృతి శక్తులను సూచిస్తాయి .మొదటి 5మెట్లు మనిషిలోని ఐదు ఇంద్రియాలను సూచిస్తాయి.తదుపరి 8మెట్లు అష్టరాగాలను సూచిస్తాయని,తదుపరి మూడుమెట్లు గుణాలను సూచిస్తాయి. చివరి రెండుమెట్లు విద్య, అవిద్యను సూచిస్తాయని అయ్యప్ప భక్తులు తెలిపారు. ఈ 18మెట్లు ఎక్కడమంటే మనిషి తనలోని ఇంద్రియాలను, అరిషడ్వర్గాలను జయించి పరమాత్మలో లీనంకావడమేనని గురుస్వామి తెలిపారు. ఇంతటి పవిత్రమైన అయ్యప్ప ఆలయం ప్రారంభం రోజున ఇరుముడి తలపైపెట్టి 18మెట్లు ఎక్కి తొలిసారి అయ్యప్పను దర్శించుకునే భాగ్యం కల్గిన వారంతా ధన్యలేనని గురుస్వాములు అభిప్రాయ పడ్డారు.

ఈనెల 26 వతేదీన అత్యంత భక్తిశ్రద్ధలుతో అయ్యప్ప స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవంను నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడివిశాఖ జిల్లా వ్యాప్తంగా ఉన్న రాజకీయ ప్రముఖులను ఇప్పటికే ఆహ్వానించారు.

**ముఖ్యమంత్రే స్వయంగా గ్రామ సభలకు వెళ్తుంటే..**

# మనం ఎందుకు వెళ్లకూడదు?": ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు




**శృంగవరపుకోట, ఏప్రిల్ 15 (మనసులో మాట) :** శృంగవరపుకోట లోని స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభకు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభల ప్రాముఖ్యతను, ప్రస్తుత పాలనలోని లోపాలను, అధికారుల బాధ్యతలను క్షుణ్ణంగా వివరించారు. కొత్తగా వితంతు పెన్షన్ల మంజూరులో జరుగుతున్న జాప్యం వల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి పెన్షన్లు మంజూరయ్యే వెసులుబాటు ఉండేదని, కానీ గత రెండేళ్లగా కొత్త పెన్షన్లు ఇవ్వకపోవడం సరికాదన్నారు. ఎస్.కోటలో 21 వేల ఓట్లు ఉన్నప్పటికీ, గ్రామసభకు ప్రజలు ఆశించిన స్థాయిలో రాకపోవడం దురదృష్టకరమని అన్నారు. గతంలో సర్పంచులు, వార్డు మెంబర్లు బాధ్యత తీసుకుని ప్రజలను రప్పించేవారని, ప్రస్తుతం సర్పంచుల పదవీకాలం ముగిసి స్పెషల్ ఆఫీసర్లు ఉన్న నేపథ్యంలో.. సచివాలయ సిబ్బంది ద్వారా విస్తృత ప్రచారం కల్పించి ప్రజలు వచ్చేలా చూడాలని సూచించారు. ఉదయం 10 గంటలకే గ్రామ సభ పెడితే , చెరువు పనులు ముగించుకుని 11 గంటలకు వచ్చే ప్రజలు ఎలా హాజరు అవుతారని ప్రశ్నించారు. ప్రజలు రాకపోతే సభలు ఎలా విజయవంతమవుతాయని అధికారులను ప్రశ్నించారు. గ్రామసభలో వచ్చే ప్రతిపాదనల ఆధారంగానే భవిష్యత్తులో అభివృద్ధి పనులు జరుగుతాయని, అందుకే ప్రజలు హాజరై తమ సమస్యలను విన్నవించు కోవాలని కోరారు.ప్రజలు తమ సమస్యల కోసం సోమవారం కలెక్టరేట్ లేదా ఎంపీడీవో ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని, అదే గ్రామసభలో పాల్గొంటే స్థానికంగానే సమస్యలు పరిష్కారమవుతాయని స్పష్టం చేసారు .కేవలం నాయకులు చెబితే పనులు చేసే పద్ధతి పోవాలని, ప్రజల అవసరాల నుంచే ప్రతిపాదనలు రావాలని పిలుపునిచ్చారు. గతంలో వచ్చిన ఫిర్యాదులు ఎన్ని పరిష్కారమయ్యాయో ప్రజలకు వివరించి, వ్యవస్థపై వారికి నమ్మకం కలిగించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తేనే వృత్తిపరమైన సంతృప్తి లభిస్తుందని హితవు పలికారు. ముఖ్యమంత్రి గారు స్వయంగా పెన్షన్ల పంపిణీకి, గ్రామసభలకు హాజరవుతూ కష్టపడుతున్నారని, అదే స్ఫూర్తితో ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని, అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సూచించారు. మూడు నెలలకు ఒకసారి కాకుండా, కనీసం నెలకు ఒకసారైనా గ్రామసభలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని ప్రతిపాదించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని, అధికారులు, ఎంపీటీసీలు సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను తీర్చాలని ఎమ్మెల్సీ రఘురాజు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# పార్టీ జెండా పట్టిన కార్యకర్తకు అన్యాయం జరగదు

**- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు**
**- దేవరాపల్లిలో కార్యకర్తే అధినేత కార్యక్రమానికి శ్రీకారం**



**దేవరాపల్లి , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** పార్టీ జెండా పట్టిన ప్రతి కార్యకర్తకు అన్యాయం జరగదని, పార్టీని నడిపించేది నాయకులు కాదు కార్యకర్తేనని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు అన్నారు. మండలంలోని బోయిల కింతాడ, కలిగొట్ల గ్రామాల్లో బుధవారం కార్యకర్తే అధినేత అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆయా గ్రామాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అప్పలనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామం వెళ్తూ కార్యకర్తలతో కూర్చొని మాట్లాడి, వారి సమస్యను నేరుగా అడిగి తెలుసు కోవడం జరుగుతుందన్నారు. వాటిని పరిష్కారం దిశగా తీసుకువెళ్లి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని కార్యకర్త లకు హామీ ఇచ్చారు. పార్టీలో వర్గాలకు స్వస్తి పలికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రతి కార్యకర్త సమస్యలను నేరుగా కాకుండా దరఖాస్తు రూపంలో అందజేయాలన్నారు. పార్టీల్లో గ్రూపు తగాదాలు ఉంటే ఈ కార్యక్రమంలో భాగంగా సరిచేస్తా మన్నారు. ఆయా సమావేశంలో కార్యకర్తలు అడిగిన ప్రశ్నలకు అప్పల నాయుడు ఓపిగ్గా సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ దేముడు నాయుడు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, కొమర బాబూరావు, కడిమి నాగేశ్వ రావు, కొప్పాక కాసుబాబు, బండారు రామారావు, గొర్రు పోటు నరసింహ మూర్తి, శరఖాన సూర్యనారాయణ, ఆవుగడ్డ కోటిపల్లి నాయుడు, చామంతుల బాలు, రెడ్డి బలరాం, గ్రెడ్డి కొండలరావు,సీపీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఫార్మా సిటీ వద్ద.. అక్రమంగా నిర్మిస్తున్న చెరువు మూసివేయాలి

**పరవాడ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పరవాడ సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ విశాఖ ఫార్మా సిటీ వద్ద ఏలేరు కాలవను ఆనుకొని అనధికార చెరువు నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం విశాఖ ఫార్మా సిటీ లిమిటెడ్ (రాంకీ) యాజమాన్యం చేస్తున్న బరితెగింపు చర్యలను తీవ్రంగా ఖండించారు. అక్రమంగా నిర్మాణం చేస్తున్న చెరువును ఆయన గనిశెట్టి సత్యనారాయణతో కలిసి చెరువు ప్రాంతాన్ని పరిశీలించి అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాంకీ యాజమాన్యం బరితెగింపు చర్యలకు దిగిందని అన్నారు. ఫార్మా సిటీలో అక్రమంగా నిర్మిస్తున్న చెరువును సిపిఎం బృందం, సిఐటియు నాయకులు పర్యటించి ఇది అత్యంత ప్రమాదకరంగా నిర్మిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనధికారికంగా గ్రీన్ బెల్ట్‌ను తొలగించి, ఫార్మా వ్యర్థ జలాల పాండ్లు నిర్మిస్తున్న ప్రభుత్వ అధికారులు సక్రమమైన పర్యవేక్షణ లేదని అన్నారు.

# గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల సమావేశం

**సబ్బవరం , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** పెందుర్తి నియోజకవర్గం పరిధిలో గల గ్రామ పంచాయతీలు, జీవీఎంసీ వార్డులకు ప్రత్యేక అధికారులుగా నియమించే వారు ఎంతో బాధ్యతగా పనిచేయాలి అని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు స్పష్టం చేశారు. సబ్బవరం మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ల సమావేశంలో ఆయన ఈ సూచన చేశారు. ఈ సమావేశానికి సబ్బవరం మండలం లో నియమించిన 8 మంది ప్రత్యేక అధికారులతో పాటు, ప్రజలు ఆలస్యంగా హాజరు కావడం పట్ల ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మండలము లో 24 పంచాయతీలకు నియ మించిన





అధికారులు పేర్లు చదివి వినిపించారు. వీరంతా రాజకీయాలకు అతీతంగా ప్రజాసమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వేసవి లో ప్రత్యేక నిధులు తాను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్ని కలు ఎప్పుడు వచ్చినా అధికారులు పారదర్శకంగా పనిచేయాలని అలా పని చేయని అధికారులకు ఫనిష్మెంట్లు, బాగా పనిచేసిన అధికారులకు ప్రశంశలు ఉంటాయని పంచకర్ల హెచ్చరించారు. జై భారత్ ఛానెల్ ప్రతినిధి తో మాట్లాడుతూ గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ లో వార్డుల విభజన ను తాను గురువారం ప్రారంభిస్తానని తెలిపారు. పెందుర్తి నియోజకవర్గం పరిధిలో గల మండలాల తో పాటు 8 వార్డుల పరిధిలో కూడా ప్రత్యేక అధికారుల తో సమావేశాలు నిర్వహించి ఎన్నికల వరకు ప్రజలకు మెరుగైన పాలన అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన ఒక ప్రశ్నకు బదులు గా చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక ఎంపీపీ బోకం సూర్యకుమారిబి రామునాయుడు, వైస్ ఎంపీపీ శరగడం ఝాన్సీ లక్ష్మీ రాణి, తహసిల్దార్ డి. అరుణ్ చంద్ర, డిప్యూటీ ఎంపిడిఓ త్రినాథరావు, ఏవో పి. సత్య నారాయణ, డి టి అప్పారావు, చైతన్య వర్మ, జనసేన పార్టీ నేతలు బలిరెడ్డి అప్పారావు, కర్రి కనకరాజు, రోమాల చంద్ర శేఖర్, శరగడం శంకరరావు, ఆర్ డబ్ల్యు ఎ ఇ శ్రీనివాస్ , బయలపూడి దేముడు బాబు, కోరాడ శ్రీనివాస్,సింగంపల్లి శ్రీనివాస్,గొర్లి కుమార్ స్వామి, ఆకుల గణేష్, బంతికోళ్ల పద్మ , వడిశల రమేష్ ,పిల్లల అప్పలనాయుడు, గండి దుర్గా ప్రసాద్, పల్ల రమణ,లు పాల్గొన్నారు.

# కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్‌కు మళ్ళీ కంచుకోట కావాలి : వంగల దాలినాయుడు

**జియ్యమ్మవలస , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** పార్వతీపురం మన్యం జిల్లాలోని కురుపాం నియోజకవర్గం మళ్లీ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట కావాలని కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు కోరారు. బుధవారం కురుపాం నియోజకవర్గం, గుమ్మలక్ష్మీపురం మండలం, పి.లేవిడి జంక్షన్ వద్ద కురుపాం నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలా ఉండేది అన్న విషయాన్ని గుర్తు చేశారు. మాజీ కేంద్రమంత్రి, అపర మేధావి వైరశర్ల కిషోర్ చంద్రదేవ్, ప్రదీప్ దేవ్, శత్రుచర్ల విజయరామరాజు, చంద్రశేఖర రాజు తదితరులు కాంగ్రెస్ పార్టీలోనే మంత్రులుగా ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా ప్రజలచే ఎన్నుకోబడిన విషయాన్ని పార్టీ నాయకులకు కార్యకర్తలకు గుర్తు చేశారు. అంటే కురుపాం



నియోజకవర్గం అంటేనే కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ అంటేనే కురుపాం నియోజకవర్గ అన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలని కోరారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. అనత కాలంలోనే కురుపాం నియోజకవర్గంలో ప్రతి ఇంటా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలన్నారు. ప్రస్తుతం మండల, పంచాయతీ కమిటీలు పూర్తి చేయాలన్నారు. బిఎల్ఏ ల నియామకం త్వరితగతిన చేపట్టాలన్నారు. ప్రజా సమస్యల పట్ల నిరంతరం పోరాడాలన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు గిరిజన, హరిజన, బడుగు బలహీన వర్గాల చెంత కు వెళ్లి వారితో మమేకమై వారి సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలన్నారు. అప్పుడే పార్టీ మళ్లీ కురుపాం నియోజకవర్గంలో కంచుకోటగా మారుతుంది అన్నారు. దీనికోసం అహర్నిశలు శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ అద్దాకుల చిన్నారావు, ఏవో గంటా మోహన్ రావు, నాయకులు పట్టిక లక్ష్మయ్య, కోలక జైరాం, కొండ గొర్రె శ్రీనివాసరావు, మీసాల ఫ్రాన్సిస్, బిడ్డకు మౌళి, పాలక సంపత్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# "అభయ హస్తం" స్కీం ద్వారా డబ్బులు కట్టి ఇబ్బంది పడుతున్న డ్వాక్రా మహిళలు ఎమ్మెల్యే సుందరపు భరోసా

**మునగపాక , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** ప్రభుత్వం 2009 లో "అభయహస్తం" అనే పెన్షన్ స్కీం ప్రతి డ్వాక్రా మహిళా కి ప్రవేశపెట్టింది. ఈ స్కీం ప్రకారం ప్రతి డ్వాక్రా మహిళా ఒక సంవత్సరం కు వారి వయసు ప్రకారం సుమారు ?370 నుండి ?500 వరకు వారికీ 60 సంవత్సరాలు వచ్చే వరకు కట్టాలి. ఈ స్కీం ద్వారా డబ్బులు కట్టిన 60 సంవత్సరాలు పూర్తియినా ప్రతి మహిళకి నెలకి ?500 చొప్పున పెన్షన్ వచ్చేది. గత వైయస్సార్,ప్రభుత్వం వచ్చిన తరువాత అభయ హస్తం స్కీం ను అర్ధంతరంగా ఆపేసారు. పైగా 60 సంవత్సరాలు పూర్తికాని మహిళలు ఇప్పటివరకు కట్టిన డబ్బులు ఏమయ్యాయో తెలీదు. 60 సంవత్సరాలు పూర్తియినా మహిళలకు ?500 పెన్షన్ కూడా కొందరికి మాత్రమే వస్తుంది మరీ కొంత మంది వృద్ధులకు రావటం లేదు. ఇలా ఇబ్బంది పడుతున్న మహిళలు సుమారు మునగపాక గ్రామం నుండే 100 మందికి పైగా ఉంటారని అంచనా. ఈ స్కీం లో డబ్బులు కట్టి నెలకు ?500 చొప్పున పెన్షన్ రాని కొందరు వృద్ధుల తో ఈ రోజు జరిగిన జానవాణి కార్యక్రమం లో మన సుందరపు విజయ్ కుమార్ కి విన్నవించటం జరిగింద నీ జిల్లా జనసేన పార్టీ సహాయ



కార్యదర్శి ఆడారిశ్రీకాంత్ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా వీలైనంత తొందరగా ఈ సమస్యని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

టీడీపీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మంత్రి నారా లోకేష్ ను
మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గా పల్లా శ్రీనివాసరావుని నియమించడం

# పార్టీకి శుభపరిణామం : ప్రసాదుల శ్రీనివాస్



**గాజువాక , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** రెండవసారి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస రావుని కొనసాగించడం హర్షించదగ్గ విషయమని గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావుని మరోసారి కొనసాగించడంతో గాజువాకలో పండగ వాతావరణం నెలకొంది. గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్గా మంత్రి నారా లోకేష్ ని, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస రావుని కొనసాగించడం వలన పార్టీలో నూతన ఉత్తేజం కలుగుతుందని తెలిపారు. పార్టీలో ఉన్న సీనియర్లకు మరియు జూనియర్లకు సామాజిక న్యాయం చేస్తూ పదవులు ఇవ్వడం శుభ పరిణామం అని తెలిపారు. ఎన్నికల్లో రాష్ట్రంలోని అత్యధిక మెజారిటీతో గెలిచిన పల్లా శ్రీనివాస రావు పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు. పల్లా శ్రీనివాసరావు పనితీరుపై నమ్మకం ఉండడం వల్లనే మరోసారి రాష్ట్ర అధ్యక్షుడిగా పగ్గాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, వివిధ వార్డుల అధ్యక్షులు నల్లూరు సూర్య నారాయణ, కర్రి దసేంద్ర, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తమిరె శివప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగోన్నతితో మరింత భాద్యతగా విధులు నిర్వహించాలి : ఎస్పీ ఎ.ఆర్.దామోదర్




**విజయనగరం టౌన్ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** విజయనగరం జిల్లా పోలీసుశాఖ సివిల్ విభాగంలో హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళుగా పని చేస్తున్న 21మంది పోలీసు సిబ్బందికి ఎఎస్ఐలు మరియు హెడ్ కానిస్టేబుళ్ళగా ఉద్యోగోన్నతులను కల్పిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను సంబంధిత పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఏప్రిల్ 15న జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసి, ఉద్యోగోన్నతులు పొందిన సిబ్బందికి జిల్లా ఎస్పీ స్వీట్స్ ను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగోన్నతులు పొందిన ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్ళు జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి, తమ ఆనందాన్ని, సంతోషాన్ని వ్యక్తం చేసి, జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - సుదీర్ఘ కాలం పోలీస్ శాఖలో సేవలందించి ఉద్యోగోన్నతులు పొందిన ఆరుగురు ఎఎస్ఐలు, 15 మంది హెడ్ కానిస్టేబుళ్ళను (మొత్తం 21మంది) జిల్లా ఎస్పీ అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు సిబ్బంది సంక్షేమంలో భాగంగా వారి సేవలు, క్రమశిక్షణ, పనితీరు మరియు సీనియారిటీ ఆధారంగా పదోన్నతులు ఇవ్వడం జరిగిందన్నారు. పోలీసుశాఖలో ఉన్నతమైన బాధ్యతలు నిర్వహించడానికి ఉద్యోగోన్నతితో అవకాశం లభిస్తుందన్నారు. ప్రజలకు సేవలందించడంలో మరింత భాధ్యతతో, నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, అప్పగించిన భాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, జిల్లా పోలీసుశాఖకు మంచి పేరును తీసుకొని రావాలన్నారు. ఉద్యోగోన్నతి పొందిన వారికి ఖాళీలను బట్టి త్వరలో బదిలీలు చేస్తామన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు జిల్లా పోలీస్ శాఖలో ఏర్పడిన ఖాళీలను ఎప్పటికప్పుడు అర్హతలను బట్టి ఉద్యోగోన్నతులు కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. ఉద్యోగోన్నతులు ఎఎస్ఐ కే.త్రినాథ రావు మరియు హెడ్ కానిస్టేబులు సిహెచ్.శ్రీను మాట్లాడుతూ - జిల్లా పోలీసుశాఖలో ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి ఉద్యోగోన్నతులు కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలీసుశాఖ పట్ల చూపిస్తున్న శ్రద్ధ మరువలేనిదని, ఈ పదోన్నతులు రావటానికి కారకులైన హోంశాఖామాత్యులు వంగలపూడి అనిత, రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, విశాఖపట్నం రేంజ్ ఐజిపి గోపీనాథ్ జట్టి మరియు విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిపిఒ ఎఓ పి.శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ వెంకటలక్ష్మి, జూనియర్ సహాయకురాలు చాముండేశ్వరి, డిఎస్పీలు ఆర్.గోవిందరావు, ఎస్.రాఘవులు, ఎం.వీరకుమార్, పలువురు సిఐలు, ఎస్ఐలు, జిల్లా పోలీస్ శాఖ అర్బన్ ప్రెసిడెంట్ కే.శ్రీనివాస రావు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గాజువాక క్లబ్ లో ఘనంగా ఆర్.ఎస్.ఎస్ వైభవ్ భారతం

**గాజువాక , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** దేశం కోసం, ధర్మం కోసం పాటుపడేది ఒక్క రాష్ట్రీయ స్వయం సేవా సంఘం ( ఆర్ ఎస్ ఎస్ ) అని ఆర్ ఎస్ ఎస్ క్షేత్ర సంపర్క ప్రముఖ్ వక్త టీ. ఎస్. వెంకటేష్ అన్నారు. ఈ మేరకు రాష్ట్రీయ స్వయక్ సేవ సంఘ్ వంద సవంత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గాజువాక క్లబ్ లో వైభవ భారతం దృష్టి, దిశ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ ఎస్ ఎస్ క్షేత్ర సంపర్క ప్రముఖ్ వక్త టీ. ఎస్. వెంకటేష్, మహానగర్ ఆర్ ఎస్ ఎస్ అధ్యక్షులు పి. వి నారాయణ రావు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ అనేది హిందూ సంస్కృతి క మరియు ఐక్యత ను ప్రోత్సహించడానికి 1925 లో భారతదేశంలోని నాగపూర్ లో డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ స్థాపించారన్నారు.ఆర్ ఎస్ ఎస్ లో ఉండే సభ్యులు అంకితభావం, క్రమ శిక్షణ, మరియు శారీరక, మానసిక శిక్షణ కు ప్రాధాన్యత ఇస్తుంది అన్నారు.వ్యక్తిగత శీల వికాసం మరియు దేశభక్తి శిక్షణ పై ఆర్ ఎస్ ఎస్ కి అపార అనుభవం ఉంది అన్నారు. ఆర్ ఎస్ ఎస్ అనేది ఒక సంస్కృతిక సంస్థగా వర్ణించినప్పటికీ, ముఖ్యం గా బీజేపీ ద్వారా అపారమైన రాజకీయ ప్రభావాన్ని కలిగి ఉందని , సామాజిక సేవ, ప్రాజెక్టులు, విపత్తు సహాయం మరియు పాఠశాల లో విద్య అనేది ఈ సంస్థ ఒక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆర్ ఎస్ ఎస్ ద్వారా అనేకమంది నాయకులు గా తయారయ్యారన్నారు. ఈ కార్యక్రమం లో సంఘం మహా నగర అధ్యక్షులు నారాయణరావు,ఉత్తరాంధ్ర ఇంచార్జ్ వెంకటరమణ ,గాజువాక నాయకులు,పేర్ల అప్పారావు,శ్రీనివాసరావు,కరణంరెడ్డి నరసింగరావు,సిఐ పార్థసారథి,సిరసపల్లి నూకరాజు,గొల్లపల్లి సుబ్రమణ్యం,కృష్ణంరాజు,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కృష్ణవేణి, గవర్నమెంట్ ప్లీడర్ కరణం కళావతి,కర్రి.నాగేశ్వరరావు,తిప్పల నితీష్, ఆర్మీ మాజీ అధికారి సత్యనారాయణ,యోగా గురు ఈశ్వరరావు,గాజువాక కోర్టు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి జ్యోతి,డాక్టర్ శేషుప్రసాద్, సోంబాబు ,రామారావు,కృష్ణారెడ్డి,లీలాకృష్ణ, జగదీష్, రంగనాయకులు, నాయుడు,చిక్కా సత్యనారాయణ,కేబుల్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు మోదకొండమ్మ పండుగ తేదీలు మార్పుపై జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఆగ్రహం



**పాడేరు టౌన్ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** పాడేరు మోదకొండమ్మ తల్లి పండుగ తేదీలు మార్పు సరికాదని, గుమ్మడి సంధ్యారాణి గిరిజన పండగల్లో రాజకీయం చేయడం మానుకోవాలని అన్నారు. పండుగ తేదీలో మార్పుపై తీవ్రంగా ఖండించిన జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నా క్యాంటీన్ ప్రారంభకొచ్చి పండుగ తేదీలను మార్చేస్తారా అని ప్రశ్నించారు. మే 12వ తేదీ మోదకొండమ్మ తల్లి జన్మదినం కావున ఆ తేదీలను కలుపుకొని ప్రతి ఏడాది పండుగ నిర్వహిస్తారు. మే 13వ తేదీన పాడేరులో టిడిపి నేత పెళ్లితో పండుగ తేదీ మార్పుకు ప్రధాన కారణంగా అర్థమవుతుందని అన్నారు. మోదకొండమ్మ ఆలయ కమిటీ చైర్మన్, ఆలయ కమిటీ పెద్దలు ,గిరిజన పెద్దలు, గిరిజన మేధావులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు అంతా కలిసి రెండు నెలల క్రితమే పండుగ తేదీని ప్రకటించారు. ఎప్పుడూ లేని విధంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి గిరిజనలో మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తించడం అమ్మవారి ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు.జెడ్పీ చైర్ పర్సన్, అరకు ఎంపీ,ఎమ్మెల్యే లను పిలవకుండా మంత్రి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదని అన్నారు.పండగ తేదీలు మార్చి తన నిర్ణయాలను అధికారుల మాటల్లో వినిపించడం విడ్డూరంగా ఉందని అన్నారు.ముందు ప్రకటించిన తేదీల్లోనే పాడేరు మోదకొండమ్మ పండగ జరగాలని జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర డిమాండ్ చేశారు.

# చేపలు చెరువుల్లో వ్యర్థాలు వేస్తే చర్యలు

**చీడికాడ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** చేపల చెరువుల్లో వ్యర్థాలు వేస్తే చర్యలు తప్పవని మాడుగుల ఎఫ్ డి ఓ శృతి హెచ్చరించారు మండలంలో అప్పలరాజుపురం చేపల చెరువులను మాడుగుల ఎఫ్ పి ఓ శృతి పరిశీలించారు అప్పల పురం గ్రామంలో పలు చెరువుల్లో చచ్చిన కోళ్లను వ్యర్థాలును వేస్తున్నారని సమాచారం వరకు ఎఫ్ డి ఓ స్మృతి బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువుల్లో చచ్చిన కోళ్లు గాని కోడి గెత్తం వేస్తే యజమానిపై చర్యలు తీసుకుంటామన్నారు ఆమె వెంట విఆర్ఓ మూర్తి సచివాలయం మత్స్య శాఖ అధికారి పాల్గొన్నారు

## దొన్నుదొరనుమర్యాదపూర్వకంగా కలిసిన అరకులోయ ఎంపీడీవో వీసం ప్రసాద్



**అరకులోయ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం రీజినల్ చైర్మన్ మరియుఅరకులోయనియోజకవర్గ తెదేపా ఇన్చార్జి సియ్యారీ దొన్నుదొరనుఇటీవలఅరకులోయ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించిన వీసం ప్రసాద్ మర్యాదపూర్వకంగా ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ చైర్మన్ తో అరకులోయ మండలంలో ఉన్న సమస్యలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గూర్చి చర్చించడం జరిగిందని అలాగే మండలానికి చెందిన అన్ని శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పథంలో అరకులోయ మండలాన్ని తీసుకువెళ్లడానికి తన వంతు కృషి చేస్తానని ఎంపీడీవో వీసం ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయానికి చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు జాబితా పై అధికారులతో ఎంపీడీవో ప్రసాద్ సమీక్ష సమావేశం



**అరకులోయ, ఏప్రిల్ 15 (మనసులో మాట) :** ఓటరు జాబితా సరళి పై అరకులోయ మండలం లోగల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు మండలంలో గల 14 గ్రామ పంచాయతీల ఓటర్ జాబితా డ్రాఫ్ట్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అరకులోయ ఎంపీడీవో వీసం ప్రసాద్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో గల ప్రతి పంచాయతీలో కూడా సమావేశాన్ని ఏర్పాటు చేసి ఓటరు జాబితా సరళి పై దిశానిర్దేశం చేయనున్నా మన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం తో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయంలో కూడా ఎల్లవేళలా అందు బాటులో ఉంటాననిఎంపీడీవో తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల బిఎల్ఓలతో పాటు సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

## శ్రావణ్ కు పదవి పట్ల హర్షం



**డుంబ్రిగుడ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** జీసీసీ చైర్మన్ కిదారి శ్రావణ్ కుమార్ కు టిడిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిర్వాహక కార్యదర్శిగా పదవి ఇవ్వడం పట్ల టి ఎన్ టి యు సి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం స్వామి బుధ వారం హర్షం వ్యక్తం చేశారు. ఈ పదవిని స్వీకరించి ప్రజలకు, పార్టీ బలోపేతా నికి మరింత సేవలు అందించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పార్టీ పదవులు చేపట్టాలని ఆయన ఆకాంక్షిం చారు. ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శృంగవరపుకోట నియోజకవర్గ అభివృద్ధికి బాటలు

**- రూ.5.04 కోట్లతో రహదారి పనులకు శంకుస్థాపన**

**శృంగవరపుకోట, ఏప్రిల్ 15 (మనసులో మాట) :** శృంగవరపుకోట నియోజకవర్గ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన, రవాణా వ్యవస్థ బలోపేతమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గంలోని పలు ప్రధాన రహదారుల అభివృద్ధి పనులకు విశాఖ పార్లమెంట్ సభ్యులు మో తుకుమిల్లి భరత్ తో కలిసి ఆమె ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లలితకుమారి మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధిలో నేడు మరో రెండు కీలక మైలురాళ్లను అధిగమించామని తెలిపారు. రూ. 3 కోట్ల 2 లక్షల నాబార్డు నిధులతో సబ్బవరం – కొత్తవలస – కె.కోటపాడు రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ఈ రోడ్డు పూర్తయితే ఈ ప్రాంత రవాణా ముఖచిత్రం మారిపోతుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం, విజయనగరం – భీమసింగి – కొత్తవలస రహదారిలో భాగంగా భీమాలి గ్రామం నుండి కొత్తవలస





జంక్షన్ వరకు సుమారు రూ. 2 కోట్ల 2 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ప్రధాన రహదారులతో అనుసంధానించడమే తమ ప్రాధాన్యతని వివరించారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించేందుకు, ప్రతి పల్లెను అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ఒబ్బిన సత్యనారాయణ, కొత్తవలస–రావీజ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, PACS చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల వెంకట రమణ రమణ, పార్లమెంట్ ఉపాధ్యక్షులు గోరపల్లి రాము, కార్యనిర్వాహణ కార్యదర్శి నక్కరాజు చిన్నరాము, అధికారులు మరియు కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సృష్టి క్షేత్ర నిర్మాణ విఘ్నాలు తొలగాలి : అయ్యప్ప స్వామి ఆలయంలో విశేష పూజలు

**నర్సీపట్నం , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** నర్సీపట్నం పరిధిలోని పెద్ద చెరువు వద్ద తలపెట్టిన 108 అడుగుల భారీ శివపార్వతుల 'సృష్టి క్షేత్రం' నిర్మాణ పనులు నిర్విఘ్నంగా సాగాలని ఆకాంక్షిస్తూ, స్థానిక శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు సంకల్పంతో, ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ బృహత్తర ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. అయితే, ఈ నిర్మాణానికి ఎదురవుతున్న రాజకీయపరమైన ఆటంకాలు తొలగి పోవాలని కోరుతూ



ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు, టీడీపీ శ్రేణులు స్వామి వారికి భక్తిశ్రద్ధలతో పాలాభిషేకాలు, ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రతినిధి గోవింద్ మాట్లాడుతూ.. పవిత్రమైన సృష్టి క్షేత్ర నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే పెట్ల గణేష్, వైఎస్సార్సీపీ నాయకులు అడ్డుతగలడం దురదృష్టకరమని, వారు దుష్ట శక్తుల్లా మారి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఈ భారీ విగ్రహాల ఏర్పాటు వల్ల నర్సీపట్నం రూపురేఖలు మారి పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుం దని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ధనిమిరెడ్డి మధు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో అయ్యప్ప స్వామి ఆలయ గోపురాన్ని తొలగించే ప్రయత్నం చేశారని గుర్తు చేస్తూ, స్థానిక ఆచారాలపై అవగాహన లేని వారే ఇటువంటి విఘ్నాలు కలిగిస్తున్నారని విమర్శించారు. సృష్టి క్షేత్రం నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలని అమ్మ వారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, రాజకీయ ప్రముఖులు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు చింతకాయల రాజేష్ అభినందనలు

**నర్సీపట్నం , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులను తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్ అభినందించారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో విద్యార్థుల కృషిని కొనియాడారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో 987 మార్కులు సాధించిన కూండ్రపు రాజ్యలక్ష్మి, ఎంపిసి విభాగంలో 975 మార్కులు సాధించిన రావడ జ్యోత్స్న, కట్టా లోకేశ్వరి (970 మార్కులు), ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ప్రతిభ చాటిన ఉల్లిబట్టి శివ దని (448 మార్కులు), ఎం. జనని (407 మార్కులు) సాధించిన విజయం పట్ల రాజేష్ హర్షం వ్యక్తం చేశారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పట్టణానికి మంచి పేరు తీసుకు



వచ్చిన విద్యార్థులందరూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమ ంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# దివంగత డాక్టర్ కణితి విశ్వనాదం ఆయన సేవలు మరువలేనివి

## ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ పైల జవహర్



పలాస , ఏప్రిల్ 15 (మనసులో మాట) : దివంగత నేత మాజీ ఎం పి డాక్టర్ కణితి విశ్వనాదం చేసిన సేవలు మరువలేనివని ప్రజల హృదయలలో చిరస్మరణీయడని పలాస ఐ టి ఐ కళాశాల ప్రిన్సిపాల్ పైల జవహర్ అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతిక విద్య అందించానే సదుద్దేశంతో ఐటిఐ. 1981 లో స్థాపించి , 2010 లో 3 ఎకరాల27 సెంట్లు స్థలాన్ని మౌలిక వసతులతో ప్రభుత్వానికి దానం చేసిన దాత పార్లమెంట్ మాజీ సభ్యులు , 9ష్ట్ర డ 10ష్ట్ర లోక్ సభా , సామాజిక సేవ లో భాగంగా బుధవారం ఈ గ్రామీణ ప్రాంతం లో లైన్స్ క్లబ్ 1971-1972 లో స్థాపించి సామాజిక సేవలో ముందున్న మహోన్నత వ్యక్తి మాజీ చైర్మనడాక్టర్ కణితి వైద్యునిగా 55 సంవత్సరాలు సేవలు అందించిన అందరి నోట్ల డాక్టర్ అని పిలవబడే విశ్వనాధం 3వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ వి కణితిస్ గవర్నమెంట్ ఐటిఐ ప్రాంగణంలో ,కీశే లయన్ డాక్టర్ కణితి విశ్వనాధం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ లయన్ పైల. జవహర్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# మంత్రి సంధ్యారాణిపై సెగ

- మోదకొండమ్మ జాతర తేదీల మార్పుపై ఎమ్మెల్యే విశ్వేశ్వరరావు ఆగ్రహం
- నిలబడి మంత్రిత్వ వాగ్వాదం చేస్తున్న పాడేరు ఎమ్మెల్యే



**పాడేరు రూరల్ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** పాడేరు కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన అత్యవసర సమావేశం ఉద్రిక్తంగా మారింది. ఈ సమావేశానికి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్. నిశాంతి, జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ, జీసీసీ రాష్ట్ర చైర్మన్ శ్రావణ్ కుమార్, పాడేరు టీడీపీ ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరి, పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు నాయకులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గతంలో పెద్దలు నిర్ణయించినట్లుగా మోదకొండమ్మ అమ్మవారి జాతరను మే 10, 11, 12 తేదీల్లో నిర్వహించాలని నిర్ణయించగా, పోలీస్ బందోబస్తు కారణంగా తేదీలను మారుస్తున్నట్లు మంత్రి సంధ్యారాణి ప్రకటించారు. దీనిపై గ్రామ పెద్దలు, భక్తులతో పాటు ఎమ్మెల్యే విశ్వేశ్వరరావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "రాజకీయ ప్రయోజనాల కోసం నిర్ణయించిన జాతర తేదీలను ఎలా మారుస్తారు?" అంటూ ఆయన మంత్రిని ప్రశ్నిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ నిశాంతి, టీడీపీ ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరి తదితరులు సమాధానం చెప్పేందుకు ప్రయత్నించినప్పటికీ ఎమ్మెల్యే తన అభిప్రాయంపై నిలబడుతూ వాగ్వాదానికి దిగారు. "ఏ పరిస్థితుల్లోనైనా ముందుగా నిర్ణయించిన తేదీల్లోనే జాతర నిర్వహిస్తాం. అధికారులు సహకరించాలి" అని సభాముఖంగా ప్రకటించారు. ఈ క్రమంలో మంత్రి -ఎమ్మెల్యే మధ్య సుమారు అరగంట పాటు వాగ్వాదం కొనసాగింది. మోదకొండమ్మ అమ్మవారి తేదీలను ప్రభుత్వం ప్రకటించలేదు అది మీరే ప్రకటించారు. నేను మాట్లాడింది వినాలి అంటూ మంత్రి మాట్లాడారు. తరువాత అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించి పరిస్థితిని శాంతింపజేశారు. అనంతరం మంత్రి సంధ్యారాణి మే 17, 18, 19 తేదీల్లో జాతర నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అందరూ సహకరించాలని ఆమె కోరారు.

# రైతు కుటుంబాల్లో విరిసిన విద్యా కుసుమాలు





**ఎలమంచిలి టౌన్ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** బుధవారం నాడు వెలువడిన ఇంటర్ రెండవ సంవత్సర ఫలితాల్లో పట్టణంలో గీతాంజలి జూనియర్ కళాశాలలో చదువుతున్న, గ్రామీణ రైతు కుటుంబంలో పుట్టిన సోమలింగ పాలెం గ్రామానికి చెందిన ఎల్లపు శాంతి 1000కి978 (ఏం పి సి) మార్కులు సాధించగా రాంబిల్లి మండలం మూలజంప గ్రామానికి చెందిన పిలా కావ్య 966 (ఎంపిసి) సాధించి కష్టపడి చదివించిన తల్లిదండ్రు లో ఆనందం చిందింప చేశారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ పి సురేష్ బాబు, డైరెక్టర్లు వేదుల తేజశ్రీ, వేదుల రవి, ప్రిన్సిపల్ పద్మ , కళాశాల అధ్యాపకులు అభినందించారు.

# మహిళా సాధికారతకు బలమైన అడుగు..

# 50 మందికి మొబైల్‌లు, 400 ప్యాకెట్లు కూరగాయల విత్తనాలు పంపిణీ



**రాంబిల్లి , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** రాంబిల్లి మండలం ఎంఎంఎస్ కార్యాలయంలో బుధవారం మహిళల సాధికారతకు దోహదపడే విధంగా కీలక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు లాలం భరత్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని 50 మంది వీవోఏలకు సాంసంగ్ మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు. డిజిటల్ సేవలను గ్రామస్థాయిలో మరింత సమర్థంగా అందించేందుకు ఈ మొబైల్ ఫోన్లు ఉపయోగపడతాయని భరత్ తెలిపారు. అలాగే మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు 400 ప్యాకెట్ల కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ చర్య ద్వారా కుటుంబాల పోషణతో పాటు అదనపు ఆదాయం పొందే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లాలం భరత్ మాట్లాడుతూ, మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధికి మూలస్తంభమని అన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, వారి ఆర్థిక స్థితిని బలోపేతం చేసే అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని కొనియాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ పి యం దాసరి పద్మ చిట్టిబాబు, సూకన్న దొర, జి బలరాం, సూరాడ అప్పలరాజు స్థానిక నాయకులు, వీవోఏలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు"

# పోషణ పక్వాడ కార్యక్రమం



**హుకుంపేట , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** మండలంలోని కొంతిలి పంచాయతీ అంగన్వాడి సెంటర్ వద్ద సోమవారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఐసిడిఎస్ శాఖ సూపర్వైజర్ నారాయణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి సమతుల ఆహారం ఎంతో ముఖ్యమని తెలిపారు. తల్లిపాలు చిన్నారులకు అమృతంతో సమానం అని, జననం తర్వాత తొలి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలని సూచించారు. అనంతరం ఆరు నెలల తర్వాత పౌష్టికాహారాన్ని అలవాటు చేయాలని, ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, పప్పు ధాన్యాలు వంటి పోషకాహారం తీసుకోవడం ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఐసిడిఎస్ ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ తొలి సంవత్సరంలో కీర్తిక ప్రతిభ



**ఇచ్ఛాపురం , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** విడుదలైన ఇంటర్ ఫలితాలలో శ్రీకాకుళం జిల్లా, కంచిలికి చెందిన కొత్తకోట.కీర్తిక ఇంటర్ మొదటి సంవత్సరంలో అద్భుత ప్రతిభ కనబరిచింది.

మొత్తం 470 మార్కులకు గాను 436 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకుంది. ఆమె తండ్రి కొత్తకోట నాగరాజు వ్యాపారస్తుడు కాగా, తల్లి గృహిణి. కీర్తిక సాధించిన ఈ విజయం నేపథ్యంలో బంధువులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు ఆమెను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడవాలి




**మల్కాపురం , ఏప్రిల్ 15 (మనసు లో మాట) :** భారత రత్న డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 135వ జయంతోత్సవాన్ని పురస్కరించుకుని షిప్ యార్డ్ లో ఘనంగా నివాళులర్పించారు. షిప్ యార్డ్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, లైజనింగ్ ఆఫీసర్ ఎజిఎమ్ బి. రామ్ బాబు, గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీరామమూర్తి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యార్డ్ ప్రాంగణంలో ఉన్న కాంస్య విగ్రహానికి, సంధ్యా షిట్ యువర్ రిక్రియేషన్ క్లబ్ ప్రాంగణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి షిప్ యార్డ్ గుర్తింపు పొందిన వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు, ఒడిసీ అసోసియేషన్, ఉన్నత అధికారుల అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, వర్క్ మెన్, ఎల్ మరియు ఎమ్ సిరీస్ ఉద్యోగులు, ఎండీ సొసైటీ, మాజీ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడుతూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన ఆశయాలకు అనుగుణంగా నడవాలని, పలువురు వక్తలు పేర్కొన్నారు.

## నారా లోకేష్ కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బేబీనాయన



**విజయనగరం జిల్లా బొబ్బిలి , ఏప్రిల్ 15 (మనసు లో మాట) :** యువగళం పాద యాత్రతో యువతలో సరికొత్త ఉత్సాహాన్ని నింపిన యువనేత నారా లోకేష్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, పొలిట్ బ్యూరో ఎక్స్ అఫిషియో మెంబరుగా, నియమింపబడడం పట్ల హర్షం వ్యక్తం చేసిన శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్. కె.కె. రంగారావు (బేబీ నాయన) కార్యకర్తలే పార్టీకి బలం అన్న సిద్ధాంతాన్ని నమ్మి, కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న,నారా లోకేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## మే 9న జాతీయ లోక్ అదాలత్

**విశాఖ సిటీ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** విశాఖపట్నం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మే 5న జిల్లాలోని అన్ని న్యాయ స్థానములలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడునని సీనియర్ డివిజన్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. రాజీ మార్గమే – రాజ మార్గం అనే మార్గదర్శకత్వంతో ఈ లోక్ అదాలత్ లో జిల్లాలోని న్యాయ స్థానాలలో ఉన్న పెండింగ్ కేసులు, సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాల నష్టపరిహారాల కేసులు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం కేసులు, బ్యాంకు, మనీ రికవరీ కేసులు, ల్యాండ్ అక్విజిషన్ కేసులు, కార్మిక, విడాకులు కేసులు కాకుండా కుటుంబ తగాదాలు, పారిశ్రామిక వివాదాలు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చునన్నారు.

# గౌతు శిరీషకు కీలక బాధ్యతలు

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం
- చంద్రబాబు, లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన శిరీష
- పలాస నుంచి రాష్ట్ర రాజకీయాల్లో బలమైన ముద్ర..
- పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తానన్న ఎమ్మెల్యే.
- రాష్ట్ర రాజకీయాల్లో శిరీష ప్రాధాన్యం పెరిగిన సంకేతాలు
- పలాసలో సంబరాలు... కార్యకర్తల్లో ఆనందం.
- తెలుగుదేశం

పార్టీలో కీలక మార్పులు చోటుచేసుకుంటున్న వేళ





**వలాన , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు పార్టీ అధిష్టానం భారీ బాధ్య తలు అప్పగించింది. ఆమెను టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ బలోపేతం, భవిష్యత్ వ్యూహాలు, సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించిన టీడీపీ అధిష్టానం... యువ నేతలకు, క్రియాశీలక నాయకులకు ప్రాధాన్యం ఇస్తూ తీసుకున్న ఈ నిర్ణయం కీలకంగా భావిస్తున్నారు. ఈ క్రమంలో గౌతు శిరీషకు రాష్ట్ర స్థాయి కీలక బాధ్యతలు అప్పగించడం... పార్టీ లోపల ఆమె పెరుగుతున్న ప్రాధాన్యానికి నిదర్శనంగా విశ్లేషిస్తున్నారు. ఈ సందర్భంగా గౌతు శిరీష తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ... తనపై విశ్వాసం ఉంచిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవ చేసే అరుదైన అవకాశాన్ని కల్పించినందుకు పార్టీకి రుణపడి ఉంటాను. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ... పార్టీ బలోపేతం, ప్రజలసేవలో అంకితభావంతో పని చేస్తాను" అని ఆమె స్పష్టం చేశారు. పలాస నియోజకవర్గం నుంచే కాకుండా... రాష్ట్రవ్యాప్తంగా పార్టీ విస్తరణ, కార్యకర్తల సంక్షేమం, సంస్థాగత బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆమె తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గౌతు శిరీషకు ఈ పదవి దక్కడంపై పలాస నియోజకవర్గంలో సంబరాలు నెలకొన్నాయి. స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆమెకు అభినందనలు తెలుపుతూ... భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నారు. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం... మహిళా నాయకత్వానికి టీడీపీ ఇస్తున్న ప్రాధాన్యానికి ఇది నిదర్శనమని చెబుతున్నారు. రాబోయే రాజకీయ పరిణామాల్లో గౌతు శిరీష పాత్ర కీలకంగా మారే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు.

# ఉద్యమ నేత రోజా రాణి అకాల మరణం సమాజానికి తీరని లోటు



**కంచరపాలెం , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** ఉద్యమ నేత రోజా రాణి అకాల మరణం సమాజానికి తీరని లోటు అని ఏపీ గవర్నమెంట్ నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు భవాని వరలక్ష్మి అన్నారు. ఈ మేరకు బుధ వారం జరిగిన సంతాప కార్యక్రమంలో వారు మాట్లా డుతూ జిల్లా వాసి అయిన రోజా రాణి విద్యాభ్యాసం అంతా విశాఖలో జరిగిందని తెలిపారు. విశాఖలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ నందు చదువుకొని ఉద్యోగ ప్రస్థానం కూడా ఇక్కడే సాగించి తర్వాత ఎమ్మెస్సీ నర్సింగ్ పూర్తి చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కొనసా గుతున్న సమయంలో ఆమె ఆంధ్రప్రదేశ్ నర్స్ అండ్ మిడ్ వైఫ్ కౌన్సిల్ నందు రిజిస్టర్ గా కూడా పనిచేసిన అనుభవం సంపాదించారని తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ వైపు ఆప్షన్ రావడంతో ప్రస్తుతం గాంధీ ఆసుపత్రి నందు నర్సింగ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ గా పనిచేస్తున్నారన్నారు. ఈమె కుమార్తె మెడిసిన్ విద్యను అభ్యసించారన్నారు. రోజా రాణి సోదరుడు ప్రైవేటు ఆసుపత్రి లో తలకు సంబంధించిన సర్జరీ జరగ డం తో, ఆయన్ని పమర్శిం చడానికి ఆప్యాయతగా విశాఖ విచ్చేసినటు వంటి తరుణంలో ఈ నెల 13న సాయంత్రం రామా టాకీస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమన్నారు. రోజా రాణి కుటుం బానికి ఏపీ గవర్నమెంట్ నర్సింగ్ అసోసి యేషన్ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజే స్తున్నామన్నారు.



# ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన కస్తూరిబా విద్యార్థినిలు

**ఎన్.రాయవరం , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** ఎస్. రాయ వరం మండలం తిమ్మాపురం కెజిబివి విద్యార్థినిలు బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ప్రవేట్ కళాశాల కు దీటుగా తమసత్తాచాటారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో కె. నవ్య 972/1000 మార్కులు సాధించారు. అత్యధిక విద్యార్థినిలు 900కు పై బడిషమార్కులు సాధించటం విశేషం. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో కె. లలితా దేవీ 453/470మార్కులు సాధించి



ప్రథమస్థానంలో నిలిచారు. అడ్డురోడ్డు ప్రజ్ఞ జూనియర్ కళాశాల విద్యార్థిని టీ. జాన్సీ లక్ష్మీ 989/1000 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాము తెలిపారు. ప్రథమ సంవత్స రంలో ఎన్ తేజ శ్రీను 448/455మార్కులు సాధించిశ ప్రథమస్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థుల భద్రతపై ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలి



**అనకావల్లి ప్రతినిధి , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** విద్యార్థులు సురక్షితమైన మరియు పరిశుభ్రమైన వాతావరణంలో ఉండేలా అన్ని పాఠశాలల్లో అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కెజిబివి) మరియు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్స్ తో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ముఖ్యంగా పాఠశా లలో చదువుతున్న పిల్లల భద్రతపై కీలక ఆదేశాలు చేశారు. పాఠశాల ప్రాంగణం లో ఉన్న పొదలు మరియు పిచ్చి మొక్కలు పెరిగిన ప్రాంతాలను పూర్తిగా తొలగించాలన్నారు. పాఠ శాల పరిసరాల్లో ఎలాంటి చెత్త లేకుండా పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలన్నారు. పాములు, విషపురుగులు వంటి వాటి నివారణ కోసం స్నేక్ క్యాచర్ ద్వారా క్రమం తప్పకుండా పరిశీలనలు చేయించాలన్నారు. పాఠశాల కాంపౌండ్ గోడల చుట్టూ తరచుగా స్ప్రేయింగ్ చేయించి , విద్యార్థుల భద్రత దృష్ట్యా మొదటి అంతస్తు లో నిద్రించేలా ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల ప్రాంగణంలో సీజనల్ పండ్లు, కూరగాయలు పెంచేం దుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల హాజరు, ఆరోగ్యం మరియు ఆహార నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఉపాధ్యాయులు అజాగ్రత్తగా ఉంటే సహించేది లేదన్నారు. ప్రతి వారం కనీసం ఒకసారి ఎంఇఓ లు పాఠశాలలను తనిఖీ చేయాలన్నారు.

# గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం



**చీడికాడ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని డిప్యూటీ ఎంపీడీవో గ్రామ ప్రత్యేక అధికారి గుర్రం కోటేశ్వరరావు కోరారు మండలంలో అడివి అగ్రహారం గ్రామంలో బుధవారం గ్రామ సభ జరిగింది ఈ కార్య క్రమ లో పాల్గొన్న ఆయన మాట్లా డుతూ ప్రజల సహకారం ఉంటే పంచాయతీని అభివృద్ధి చేయ వచ్చునన్నారు గ్రామంలో రాజకీయాలు అతీతంగా గ్రామ అభివృద్ధి చేయడానికి నాయకుల అవసరమన్నారు ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి గోపి టిడిపి నాయకులు ధర్మయ్య రామ గోవింద గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# టీడీపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా వజ్జ బాబూరావు



**పలాస , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ఏ పి టి పి సి చైర్మన్ వజ్జ బాబూరావు ను తెలుగు దేశం పార్టీ అధిష్టానం నియమించింది. బుధవారం నియ మించిన పార్టీ కార్యవర్గంలో వజ్జ బాబూరావు కు స్థానం కల్పిం చారు. తెలుగు దేశం పార్టీ జాతీ య అధ్యక్షులు,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాబూరావు కు స్థానం కల్పించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పార్టీ లో తనను గుర్తించి నియమించినందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర విద్యా శాఖమంత్రి నారా లోకేష్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, కింజరాపు అచ్చెన్నా యుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష లకు కృతజ్ఞతలు తెలిపారు. నాకు పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరికట్ల విఠల్, ఏఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాస్, బడ్డ నాగరాజు, లోడగల కామేశ్వర రావు, సప్ప నవీన్, డొక్కరి శంకర్, గురిటీ సూర్యా నారాయణ, సాసుమాన చంద్రమౌళి, దేవుడు, ఎం (చిన్ని)నరేంద్ర తో పాటు పలువురు నాయకులు బాబూరావు ను పుష్ప గుచ్చాల తో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# "అన్నా"ర్తుల ఆకలి తీర్చే "కేంటీన్ "



**చోడవరం , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** ఆకలి గొన్న పేదల "అన్నా"ర్తి తీర్చేందుకు వీలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్నా కేంటీన్ లను నిర్వహిస్తున్నట్టు చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు అన్నారు . స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఔట్ గేట్ ఎదురుగా పక్కగా నిర్మించిన కేంటీన్ ను బుధవారం ఆయన ప్రారం భించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 5 రూపాయలకే ఉదయం పూట టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందచేయండి పేద వర్గాలకు ఎంతో మేలు చేస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు . గతంలో తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో అన్నా కేంటీన్ ప్రారంభించిన సంగతి గుర్తు చేసారు. అయితే తర్వాత వచ్చిన ప్రభుత్వం దానిని కొనసాగించ చలేద న్నారు. నేటి కూటమి ప్రభు త్వ హయాంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నా యుడు , ఉప ముఖ్య మం త్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ ల సారధ్యంలో పక్కా భవనంలో కేంటీన్ ప్రారం భించు కోవడం ఆనంద దాయకమన్నారు.

కార్యక్ర మంలో భాగంగా ఎమ్మెల్యే రాజు హయాంలో సుమా రు 1500 మందికి భోజనం ఏర్పాటు చేసారు . మాజీ జడ్పీటీసీ మత్స్య రాజు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, గూనూరు కనక మహాలక్ష్మి , బీజేపీ నాయ కుడు కందర్ప రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు .

# జడుమూరు చెలకలవీధి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఇద్దరు మృతి, మరో ఇద్దరికీ తీవ్ర గాయాలు





**గూడెం / సీలేరు , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** జీకే వీధి మండలంలోని సంకాడ పంచాయతీ సమీపంలో జడు మూరు – చెలకలవీధి రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్ర మాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని తెలుస్తోంది.

**ఘటన వివరాలు**

పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెదవలస గ్రామానికి చెందిన దేశగిరి కిషోర్ (29)మరియు చెలకలవీధి గ్రామంలో యువతిని పెళ్లి చేసుకుని అక్కడే స్థిర నివాస ముంటున్నట్టు తెలుస్తుంది. మరో యొక్క వ్యక్తి జీకే వీధి మండలం మొండిగెడ్డ పంచాయతీ వనభలింగం గ్రామానికి చెందిన చిలకల అబ్రహం (25 ).పెళ్లయి రెండు సంవత్సరాలు అవుతుంది ఇతనికి బాబు ఉన్నట్టు తెలుస్తుంది కిషోర్ భార్య అయిన టువంటి అబ్రహం కు అక్క అవడంతో చుట్టాలుగా వచ్చిన అబ్రాము పని నిమిత్తము బయటికి వెళ్లి వస్తుండగా కిరణ్ నడుపుతున్న వాహనం. బైక్ No (AP 31 ఇణ 6335) పై వెళ్తున్నారు. అదే సమయంలో రాత్రి 10 గంటల ప్రాంతంలో నేర్లబంద గ్రామానికి చెందిన వంతల రమణ ( 21) తన స్నేహితుడు సిందేరి గణేష్ (25) ను విశాఖపట్నం నుండి వస్తున్నాను నువ్వు చింతపల్లి రావాలని తన స్నేహితుడిని కోరాడు గణేష స్నేహితుడు కోసం చింతపల్లి లో రావడం జరిగింది. విశాఖపట్నం నుంచి వచ్చిన స్నేహితుడిని బండి ఎక్కించుకొని మధ్య మార్గాని కి వచ్చారు. మార్గమధ్యలో నేను బండి తోలుతాను అని రమణ తన స్నేహితుడి దగ్గర నుంచి వాహనాన్ని తీసుకున్నాడు ప్రయాణం చేస్తుండగా నిమ్మలపాలెం గ్రామం దాటగానే తమ ముందు వెళ్తున్న కిషోర్ అబ్రహాం ల బైక్ ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టిందిఈ ప్రమాద తీవ్రతకు బైక్ పై ఉన్న కిషోర్, అబ్రహం తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.

**క్షతగాత్రుడి పరిస్థితి విషమం**

ఈ ప్రమాదంలో సిందిరి గణేష్‌కు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే చికిత్స నిమిత్తం చింతపల్లి గవర్నమెంట్ హాస్పటల్ తరలించారు అటు తర్వాత ఆసుపత్రి కి విశాఖపట్నం కేజీహెచ్ (KGH) ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ముఖ్య గమనిక అర్ధరాత్రి వేళల్లో వాహనాలు నడిపేటప్పుడు వేగం విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించ వద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు రోడ్డు ప్రమాదాలు రోజురోజుకి పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంక పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గిరిజనుల సంపదను కాపాడింది జగనే

## అభివృద్ధిని అడ్డుకుంటున్న కూటమి సర్కార్ : మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్



**చింతపల్లి , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** గిరిజనుల హక్కుల కోసం పోరాడి, వారి సంపదను కాపాడిన ఏకైక నాయకుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ నాయకుడు గుడివాడ అమర్‌నాథ్ ఉద్ఘాటించారు. తమ హయాంలో గిరిజన ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉ ద్దేశపూర్వకంగా నిలిపివేస్తోందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. చింతపల్లి ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవాలను పురస్కరించుకుని మాజీ సర్పంచ్ దురియా పుష్పలత, హేమంత్ దంపతుల ఆహ్వానం మేరకు విచ్చేసిన ఆయన.. స్థానిక వైఎస్సార్సీపీ శ్రేణులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ప్రసంగించారు. 2014 నుంచి గిరిజన సోదరులు వైఎస్సార్సీపీకి కొండంత అండగా నిలుస్తున్నారని అమర్‌నాథ్ గుర్తుచేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన ఏజెన్సీ ప్రజలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా స్పందించే తత్వం జగన్‌మోహన్‌రెడ్డిదని అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో.. జీవో నంబర్ 97ను తీసుకువచ్చి బాక్సైట్ తవ్వకాలకు కుట్ర పన్నారని, ఆ సమయంలో గిరిజనుల పక్షాన జగన్మోహన్ రెడ్డి వీరోచితంగా పోరాడారని ఆయన గుర్తు చేశారు. ఏజెన్సీ నుంచి కనీసం ఒక్క మట్టి పెళ్ల కూడా తరలించడానికి వీల్లేదని నాడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారనీ, అదే స్ఫూర్తితో 2015 డిసెంబర్ 10న చింతపల్లిలో సుమారు 40 వేల మందితో భారీ బహిరంగ సభను నిర్వహించి, గిరిజనుల సంపద గిరిజనులకే దక్కాలని డిమాండ్ చేశామన్నారు. నాడు ఇచ్చిన మాట ప్రకారమే.. వైఎస్సార్సీపీ అధికారంలోకి రాగానే ఆ బాక్సైట్ తవ్వకాల జీవోను రద్దు చేసి గిరిజనుల ఆస్తులకు రక్షణ కవచంలా నిలబడ్డామని అమర్‌నాథ్ స్పష్టం చేశారు.స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల చరిత్రలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా గిరిజన ప్రాంతాల్లో వైద్య సదుపాయాల కల్పనకు జగన్ కృషి చేశారని ఆయన కొనియాడారు. పాడేరులో ఏకంగా రూ. 500 కోట్లతో వైద్య కళాశాల (మెడికల్ కాలేజీ) నిర్మాణాన్ని చేపట్టామన్నారు. అలాగే చింతపల్లి ప్రజల వైద్య అవసరాల నిమిత్తం 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టి, తమ ప్రభుత్వ హయాంలోనే 70 నుంచి 80 శాతం పనులను శరవేగంగా పూర్తి చేశామని వివరించారు. అయితే, కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం.. గిరిజనుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని ఆయన మండిపడ్డారు. గత రెండు, మూడు నెలలుగా చింతపల్లి ఆసుపత్రి నిర్మాణ పనులను ఎక్కడికక్కడ నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం గిరిజనులకు వైద్యం అందించాలన్న ఆలోచన కూడా ఈ ప్రభుత్వానికి లేకపోవడం దారుణ మన్నారు. ఈ కార్యక్రమంలో తనను ఎంతో ఆదరంగా ఆహ్వానించిన సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులకు, ఆతిథ్యం ఇచ్చిన హేమంత్ దంపతులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పాడేరు మాజీ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, వైకాపా సీనియర్ నేతలు పలువురు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడికి 4 ఏళ్ల 9 నెలల కఠిన కారాగార శిక్ష మరియు రూ.5,000/- జరిమానా : ఎస్పీ తుహిన్ సిన్హా



**నర్సీపట్నం , ఏప్రిల్ 15 (మనసులో మాట)** : నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో నమోదైన గంజాయి అక్రమ రవాణా కేసులో నింది తుడికి న్యాయస్థానం కీలక శిక్ష విధించింది. విశాఖ పట్నం 1వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీ ఎం.వెంకటనారాయణ నిందితుడికి 04 సంవత్సరాల 09 నెలల కఠిన కారాగార శిక్షతో పాటు 5,000/- జరిమానా విధిస్తూ ఈరోజు తీర్పు వెలువరించారు. ఒకవేళ జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో నెల రోజుల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు.

**శిక్ష పడిన నిందితుడి వివరాలు:**

ఆకాష్ పాండురంగన్ ( ఏ-3), తండ్రి: పాండురంగన్ (19 ఏళ్లు), నివాసం: పొన్నియమ్మన్ కోవిల్ వీధి, నరికుప్పం, బనవరం, వేలూరు జిల్లా, తమిళనాడు రాష్ట్రం.

**కేసు నేపథ్యం:**

2021, జూలై 21వ తేదీ ఉదయం 9 గంటల సమయంలో, అప్పటి ఎస్సై ఎస్.రమేష్‌కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు నగరం గ్రామ శివారులో వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులు పోలీసులను చూసి తప్పించుకోవడానికి ప్రయత్నిం చగా, సిబ్బంది వారిని చాకచక్యంగా అదుపులోకి తీసు కున్నారు. వారి వద్ద ఉన్న లగేజీ బ్యాగులను తనిఖీ చేయగా, 10 కిలోల గంజాయి లభ్యమైంది. ఏజెన్సీ ప్రాంతం నుండి గంజాయిని కొనుగోలు చేసి తమిళనాడుకు తరలిస్తున్నట్లు నిందితులు విచారణలో అంగీకరించారు. ఈ కేసులో అప్పటి ఎస్సై ఎస్.రమేష్ సమగ్ర దర్యాప్తు జరిపి, పక్కా సాక్ష్యాధారాలతో కోర్టులో అభియోగపత్రం( ఛార్జ్ షీట్) దాఖలు చేశారు. కోర్టు విచారణలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూ టర్ ఖజానా రావు ప్రాసిక్యూషన్ తరపున బలమైన వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం నిరూపితమైనట్లు నిర్ధారిస్తూ పైన పేర్కొన్న శిక్షను ఖరారు చేశారు. ఈ తీర్పుపై జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ స్పందిస్తూ, ఇది అనకాపల్లి జిల్లా పోలీసుల నిరంతర నిఘా మరియు సమర్థవంతమైన పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. కేసును ప్రతిభావంతంగా దర్యాప్తు చేసిన అప్పటి ఎస్సై ఎస్.రమేష్‌ను, వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను, నర్సీపట్నం రూరల్ పోలీస్ సిబ్బందిని మరియు కోర్టు మానిటరింగ్ సెల్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## ఇంటర్మీడియట్ లో విద్యార్థుల ప్రతిభ

**డుంబ్రిగుడ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల జరిగిన ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో ద్వితీయ సంవత్సరంలో 84.11 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత కాగా, మొదటి సంవత్సరంలో 72.34 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో కళాశాల టాపర్ గా జే అప్పలరాజు ఎంపీసీ గ్రూప్ లో ఎనిమిది వందల నలభై మూడు మార్కులు సాధించారు, రెండవ స్థానంలో కిలో దేవి బైపీసీ గ్రూపులో 798 మార్కులు సాధించింది. మొదటి సంవత్సరంలోపాంగి అనిత హెచ్ఈసి లో 438 మార్కులు సాధించగా, శెట్టి ఐజాక్ పాల్ బైపీసీలో 393 సాధించాడు , కొర్ర సునీత ఎంపీసీ గ్రూప్ లో 387 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం వి ఎస్ నాయుడు తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# పేదల ఆకలి తీర్చేందుకు 'అన్న క్యాంటీన్'..రూ.5 లకే పోషకాహార భోజనం

### రూ.61 లక్షలతో నిర్మించిన అన్నా క్యాంటీన్ నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**పాడేరు,ఏప్రిల్ 15 (మనసులో మాట)** : గిరిజన ప్రాంత ప్రజల, పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న క్యాంటీన్ సేవలు పాడేరు గిరి శిఖర ప్రాంతంలో అందుబాటులోకి వచ్చాయని, పురపాలక మరియు పట్ట ణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పాడేరు పాత బస్టాండ్ రైతు బజార్ ప్రాంగణంలో రూ. 61 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన అన్న క్యాంటీన్ భవనాన్ని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు మరియు అల్లూరి జిల్లా ఇంచార్జ్ మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ నిషాంతి. టి, జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, జీసీసీ చైర్మన్ తో కలిసి మంత్రి బుధవారం ఉదయం అన్న క్యాంటీన్ ప్రారంభించారు. ఈ క్యాంటీన్ ద్వారా పేద ప్రజలకు అత్యల్ప ధరకే భోజనం, కేవలం రూ. 5/- లకే నాణ్యమైన, రుచికరమైన మరియు పరిశుభ్రమైన



భోజనాన్ని ప్రభుత్వం ఈ క్యాంటీన్ ద్వారా అందిస్తోందని, అన్నపూర్ణ సేవలు కూలీలు, నిరుపేదలు, మరియు దూర ప్రాంతాల నుండి వచ్చే గిరిజనులకు ఈ పథకం ఒక వరమని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యంగా పేదవాడి ఆకలిని గుర్తించి, పౌష్టికాహారాన్ని తక్కువ ధరకే అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. "గతంలో మాదిరిగానే మళ్ళీ పేద ప్రజల ముంగిటకు అన్నపూర్ణ సేవలను తీసుకువచ్చాం. ముఖ్యంగా పాడేరు వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న పేదలకు ఈ రూ.5 భోజనం ఎంతో ఊరటనిస్తుందని, పారదర్శకతతో, నాణ్యతతో ఈ సేవలు నిరంతరం కొనసాగుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ అనుమతులతో విశాఖపట్నం హరే కృష్ణ ఫౌండేషన్ వారు వివిఎస్‌కె శర్మ జోనల్ కో ఆర్డినేటర్ పర్యవేక్షణలో ప్రజలకు అందుబాటులో ఈ భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ప్రతిరోజు 350 మంది పేదవారికి ఈ కార్యక్రమం ద్వారా భోజనం అందుతుందని తెలి పారు. ప్రారంభోత్సవం ఆనంతరం మం త్రి , జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా పేదవారికి భోజనం వడ్డించి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిషాంతి. టి, జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్,మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, ట్రైకార్ డైరెక్టర్ కె కృష్ణారావు, జిసిసి డైరెక్టర్ బోర్ర నాగరాజు స్థానిక ప్రజాప్రతి నిధులు, పురపాలక శాఖ అధికారులు మరియు గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహ ప్రతిష్టకు నాంది పలికిన వావిలాలపాడు మాజీ ఎంపిటిసి చిన్నిఅభినాయుడు



**విశాఖ / ఎంవివి కాలని , ఏప్రిల్ 15 (మనసులో మాట)** : విజయనగరం జిల్లా వేపాడ మండలం, వావిల పాడు గ్రామంలో దళిత యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు ఫూలే, సావిత్రి భాయి ఫూలే విగ్రహాలను త్వరలో ప్రతిష్టిస్తామని గ్రామ మాజీ ఎంపీటిసి చిన్ని అభినాయుడు తెలిపారు. మంగళ వారం జరిగి నడా. భీమ్రావు రాంజీ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయ ంతి సందర్భంగా గ్రామంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోనూ, కేంద్రం లోనూ బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు అధికారంలో భాగస్వామ్య మవుతున్నారంటే కేవలం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే నన్నారు. ఈ దృగ్విషయాన్ని అందరూ గుర్తించి అంబేద్కర్ కలలు గన్న సమ సమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సతీష్, రిటైర్డ్ పోస్టుమాస్టర్ వై.సన్యాసిరావు, కొమ్మాది వెంకట్రావు, రిటైర్డ్ డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇంజనీర్, కొమ్మాది అప్పారావు, పట్టా రమేష్ బాబు ఏఐఆర్డిఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, డి.శ్రీనివాస్, దళిత నాయకులు టి.గుండయ్య జననాట్య మండలి కళాకారుడు తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. వారంతా మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన డాక్టర్ అంబేద్కర్ అందరి వాడని, అతన్ని గౌరవించుకోవడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు. హిందువులకు భగవద్గీత ఎంత ముఖ్యమైనదో, దేశ ప్రజలు స్వతంత్రంగా జీవించటానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కూడా ప్రజలకి అంత పవిత్రమైన రక్షణ గ్రంథమని తెలియ జేసారు. యువజన సంఘం కోరిక మేరకు అంబేద్కర్ గారి విగ్రహం పక్కనే మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాటుకు తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని సభాముఖంగా తెలియ జేశారు. మాజీ సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశంలో ఉన్న విభిన్న కులాలు మతాలని గౌరవిస్తూ అందరికీ సమభావం ఉండేలా, సమ హక్కుల్ని కల్పించడం కోసం భారత రాజ్యాంగాన్ని రచించా రన్నారు. నేడు ఆ రాజ్యాంగాన్ని రక్షించు కోవలసిన అవసరం ఉందన్నారు. సభాధ్యక్షులు కొమ్మాది వెంకట్రావు డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇంజనీర్ మాట్లాడుతూ అస్పృశ్యతకు మూల కారణం కుల వ్యవస్థని బ్రాహ్మణ మతాచారాలనే అంబేద్కర్ ముందుగా తన జ్ఞానంతో పసిగట్టి, కుల, మతాల ఆధారంగా ఏర్పాటు చేసిన మనుధర్మ శాస్త్రం వలనే ప్రజలు వివక్షతకు గురవుతున్నా రన్నారు. అందుకే అంబేద్కర్ మనుధర్మ శాస్త్రాన్ని దహనం చేసి భారతీయులంతా సమైక్య భావనతో జీవించాలని రాజ్యాంగాన్ని రచించా రన్నారు. కార్యక్రమ అనంతరం వృద్ధ మహిళలకు చీరలు, బియ్యాన్ని అందజేశారు. టి గుండయ్య జననాట్యమండలి కళాకారులు తన ఆటపాట ద్వారా అంబేద్కర్ జీవిత చరిత్రను తెలియజేశారు. కార్యక్రమంలో పట్టా రమేష్ బాబు ఏఐఆర్డిఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, దళిత నాయకులు డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ సామాజిక అవగాహన ర్యాలీ




**పాడేరు రూరల్ , ఏప్రిల్ 15 (మనసులో మాట) :** జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఆధ్వర్యంలో పాడేరు కేంద్రంలో గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులతో (జి ఎం ఎస్ కె )సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో మహిళల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, సామాజిక అవగాహన పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

గృహహింస, వరకట్న వేధింపులు, బాల్య వివాహాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్నారులకు గుడ్ టచ్--బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పిస్తూ భద్రతపై చైతన్యం పెంచాలని చెప్పారు. అలాగే రోడ్డు భద్రత, హెల్మెట్ వినియోగం, వేగ నియంత్రణపై గ్రామస్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. మహిళలు ఎలాంటి భయం లేకుండా తమ సమస్యలను పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళా భద్రతా అవగాహన ర్యాలీ నిర్వహించారు.